AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 168 | ఆదివారం 11, ఫిబ్రవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# వాస్తవిక బడ్జెట్

## సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

గత ప్రభుత్వం మాదిరి తాము అబద్ధాల బడ్జెట్ ప్రవేశపెట్టలేదని, వాస్తవిక బడ్జెట్ ప్రవేశపెట్టామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్ చాట్‌లో ఆయన మాట్లాడారు. "మేడిగడ్డ అక్రమాలపై న్యాయవిచారణ జరిపిస్తాం. విచారణ తర్వాతే చర్యలుంటాయి. మా ఎమ్మెల్యేలనే కాదు ప్రతిపక్షాలనూ అక్కడికి తీసుకెళ్తాం. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. మా పాలన నచ్చి ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ముందుకువస్తే కలిసివెళ్తాం. 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లోకి వస్తారని జగ్గారెడ్డి అన్నారంటున్నారు. ఈ విషయంపై ఆయన్నే అడగాలి"అని చెప్పారు.


### ప్రభుత్వ హామీని అమలు చేసింది ఆర్టీసీ కార్మికులే

తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులది కీలక పాత్ర అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. మహాలక్ష్మి పథకం కోసం 100 ఆర్టీసీ బస్సులను ఆయన ప్రారంభించారు. "ప్రజాప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించాం. ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీని క్షేత్రస్థాయిలో తొలిసారి అమలు చేసింది ఆర్టీసీ కార్మికులే. గత ప్రభుత్వం రూ. 2.97లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టింది. కానీ, మేం మాత్రం వాస్తవ లెక్కలతో బడ్జెట్ రూపొందించాం. గతేడాది కంటే రూ. 15వేల కోట్లు తక్కువతో బడ్జెట్ ప్రవేశపెట్టాం"అని సీఎం రేవంత్ తెలిపారు.

# 2.75 లక్షల కోట్లతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్..

## ప్రవేశపెట్టిన మంత్రి భట్టి





**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను మంత్రి భట్టివిక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. రూ.2, 75,891 కోట్లతో బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ఇందులో రెవెన్యూ వ్యయం రూ.2,01, 178 కోట్లు కాగా, మూలధన వ్యయం రూ.29, 669 కోట్లు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలుకు రూ.53,196 కోట్లు ప్రతిపాదించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ కేటాయింపు ఒక ప్రాథమిక అంచనా ప్రకారం మాత్రమే చేయడం జరిగిందన్నారు. హామీలకు సంబంధించిన విధివిధానాలను రూపొందించే పని ఇంకా కొనసాగుతున్నందున, అది పూర్తయిన వెంటనే అమలుకు అవసరమైన పూర్తి నిధులు కేటాయిస్తాం అని విక్రమార్క తెలిపారు.

6లో



## లోక్‌సభ ఎన్నికల లోపే సీఏఏ అమలు : అమిత్ షా

వార్త 2లో



## రేవంత్ సర్కార్ మరో సంచలన నిర్ణయం..

వార్త 2లో



## అన్నదాతలను ఆగం చేసే విధంగా కాంగ్రెస్ బడ్జెట్.. హరీశ్‌రావు

వార్త 2లో



# సీఎం రేవంత్‌వి బుడ్డర్‌ఖాన్ మాటలు: కేటీఆర్

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ సర్కారు ఇవాళ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశజనకంగా ఉందని రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సికింద్రాబాద్‌లో శనివారం జరిగిన సనత్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు రూ.1.25 లక్షల కోట్లు అవసరమవుతాయని, కానీ బడ్జెట్‌లో మాత్రం కేవలం రూ.53 వేల కోట్ల మాత్రమే కేటాయించారని కేటీఆర్ విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి బుడ్డర్‌ఖాన్‌లా మాట్లాడుతున్నాడని ఆ యన ఎద్దేవా చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రతి కరెంటు మీటర్‌కు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ఇవ్వకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ జల హక్కు లను కృష్ణాబోర్డుకు అప్పగించడాన్ని నిరసిస్తూ 13న నల్లగొండలో పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నామని చెప్పారు.





# ప్రజాహిత యాత్రకు కదిలిన బండి సంజయ్..

**కరీంనగర్,అక్షిత ప్రతినిధి :**

రానున్న లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన శనివారం కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఉదయాన్నే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండగట్టు ఆంజనేయ స్వామి సన్నిధిలో అర్చనలు పూర్తయ్యాక మెడిపల్లి నుంచి ప్రజాహిత యాత్ర ప్రారంభించనున్నారు. ఎంపీగా బాధ్యతలు స్వీకరించాక నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన పనులను ప్రజలకు వివరిస్తూ ఆయన యాత్ర సాగనుంది. ఈ సందర్భంగా బండి మాట్లాడుతూ.. గ్రామాలకు గత బీఆర్ఎస్ సర్కార్ నయా పైసా ఇవ్వలేదని, కేంద్రం ఇచ్చిన నిధుల ద్వారే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. గ్రామాలను అందంగా తీర్చిదిద్దిన సర్పంచిలను బీఆర్ఎస్ రోడ్డున పడేసిందని విమర్శించారు.

# నిరాశపర్చిన బడ్జెట్: కవిత

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కీలక కమాండ్ చేశారు. శాసనమండలి మీడియా పాయింట్లు ఆమె మాట్లాడారు. ఓటమి అకౌంట్ పూర్తిగా నిరాశపరిచిందని చెప్పారు. పాత పేరులను మార్చి కొత్త పేర్లు పెడుతున్నారు అంతే అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడానికి బడ్జెట్ ప్రసంగం సరిపోయిందని అసహనం వ్యక్తం చేశారు. బడ్జెట్ ప్రసంగంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తేలిందని విమర్శించారు.





## ప్రతిపక్ష కూటమికి మరో షాక్..

### పంజాబ్‌లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్న ఆప్

వార్త 2లో



## ఈ శతాబ్దంలోనే మానవజాతి అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొన్నది : ప్రధాని నరేంద్ర మోదీ

వార్త 2లో

# ఇది తెలంగాణ పునర్నిర్మాణ బడ్జెట్ : మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణను పునర్నిర్మించే విధంగా ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఉందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణలో పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క తొలిసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉందన్నారు. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉందని, ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో జాగ్రత్తగా ఆదాయ, వ్యయాలను ఆకలింపు చేసుకుంటూ ప్రజలకు ఏది అవసరమో దాన్ని గుర్తించి బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు. అభివృద్ధి సంక్షేమానికి సమప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు అవసరమైన బడ్జెట్‌ను కేటాయించిందన్నారు.

# లోక్‌సభ ఎన్నికల లోపే సీఏఏ అమలు : అమిత్ షా

**న్యూఢిల్లీ,అక్షిత ప్రతినిధి :**

పౌరసత్వ సవరణ చట్టాన్నినుు లోక్‌సభ ఎన్నికల లోపే అమలు చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఈటీ బిజినెస్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ నేపథ్యంలో ఆయన తమ ప్రభుత్వ గురించి వివరణ ఇస్తూ.. 2019లో తయారు చేసిన సీఏఏ చట్టాన్ని రాబోయే లోక్‌సభ ఎన్నికల లోపే దేశవ్యాప్తంగా అమలు చేయనున్నట్లు చెప్పారు.సీఏఏ గురించి ముస్లిం సోదరులను తప్పుదోవ పట్టించారని, వాళ్లను రెచ్చగొట్టారని, వేధింపులు తట్టుకోలేక జీవనోపాధి కోసం పాక్, ఆఫ్ఘన్, బంగ్లా నుంచి భారత్‌కు వచ్చిన వారికి పౌరసత్వాన్ని ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎవరి భారతీయ పౌరసత్వాన్ని లాక్కోవడం ఆ చట్టం ఉద్దేశం కాదన్నారు. ఉమ్మడి పౌర స్మృతి అమలు కూడా రాజ్యాంగ లక్ష్యమన్నారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ ఆ పౌర స్మృతి బిల్లు గురించి చర్చించారన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి పౌర స్మృతిని విస్మరించిందన్నారు. ఉత్తరాఖండ్‌లో యూసీసీ అమలు చేయడం సామాజిక మార్పు అన్నారు. సెక్యులర్ దేశంలో మతపరమైన పౌరస్మృతులు ఉండవన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 370 సీట్లు వస్తాయన్నారు. ఇక ఎన్డీఏకు 400 క్రాస్ అవుతాయన్నారు. మోదీ నాయకత్వంలో తమ ప్రభుత్వం మూడవ సారి ఏర్పడబోతోందన్నారు.

# రేవంత్ సర్కార్ మరో సంచలన నిర్ణయం..

### అమరవీరుల స్మారక చిహ్నం, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం నిర్మాణాలలో అవినీతి

### వీటిపై విచారణ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రేవంత్ రెడ్డి వరుసగా సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నా రు. ముఖ్యంగా గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని వెలికి తీయడంపై ఆయన ఫోకస్ పెట్టారు. ఇప్పటికే.. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని తేల్చేందుకు జ్యూడీషియల్, విజిలెన్స్ విచారణకు ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పుడు మరో బాంబ్ పేల్చారు. హైదరాబాద్ నగరం నడిబొడ్డున నిర్మించిన అమరవీరుల స్మారక చిహ్నం, అంబేద్కర్ విగ్రహం, సచివాలయం నిర్మాణాలలో అవినీతి జరిగిందన్నారు. వీటిపై విచారణ జరిపిస్తామని ప్రకటించా రు సీఎం రేవంత్ రెడ్డి. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై అన్ని విధాలుగా విచారణ చేపడతామన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఇప్పటికే మేడిగడ్డ బ్యారేజీపై విజిలెన్స్ విచారణ జరిపించారు. జ్యూడీషియల్ విచారణ చేపడుతున్నారు. జ్యుడిషియల్ విచారణలో అసలు విషయాలు తెలుస్తాయని చెప్పారు సీఎం. మేడిగడ్డకు వెళ్దామని ఎమ్మెల్యేలందరినీ ఆహ్వానించానని చెప్పిన సీఎం.. 13వ తేదీన బీఆర్ఎస్ వాళ్లకు మీటింగ్ ఉంటే వేరే తేదీ చెప్పినా తాము ఆలోచిస్తామన్నారు. ఒకరోజు ముందు లేదా వెనుక వెళదాం అన్నా తాము సిద్ధం అని ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి.

# ప్రతిపక్ష కూటమికి మరో షాక్..

### పంజాబ్‌లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తున్న ఆప్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలో బీజేపీని ఓడించడమే లక్ష్యంగా ఏర్పాటైన కూటమికి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. ఇప్పటికే జయంత్ సింగ్ చౌదరి నేతృత్వంలోని ఆర్ఎల్డీ ప్రతిపక్ష కూటమితో తెగదెంపులు చేసుకోనున్నట్లు సంకేతాలు ఇవ్వగా.. తాజాగా ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆమ్ ఆద్మీ పార్టీ చేసిన ప్రకటన కూడా ఆ పార్టీ కూటమికి దూరం జరిగిందనే విషయాన్ని స్పష్టం చేసింది. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్ నుంచి ఎవరెన్ని స్థానాల్లో పోటీ చేయాలనే విషయంపై కాంగ్రెస్, ఆప్ నడుమ పీఠ ముడి వీడకపోవడంతో.. తాము రాష్ట్రంలోని మొత్తం 14 స్థానాల్లో బరిలో దిగుతామని కేజ్రీవాల్ ప్రకటించారు. ఇదే విషయాన్ని పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్ కూడా చెప్పారు. ఈ నెలాఖరు కల్లా పంజాబ్‌లోని 13 ఎంపీ స్థానాలకు, చండీగఢ్ లోక్‌సభ స్థానానికి అభ్యర్థులను ప్రకటిస్తామని అన్నారు.

# రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**




లంబాడిలను గుర్తించి సంత్ సేవాలాల్ జయంతిని ఆప్షనల్ హాలి డే(సేలవు దినం) గా ప్రకటించిన సిఎం రేవంత్ రెడ్డికి ఎల్ హెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు ధనవత్ సిద్దు నాయక్ ఆధ్వర్యంలో శనివారం పాలాభిషేకం చేసి మాట్లాడుతూ గత ప్రభుత్వం లంబాడిలా ఓట్లను దండుకున్నాయి తప్ప జీవితాల్లో వెలుగుల నివ్వలేదనీ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడం శుభ సూచకమన్నారు. అదే విదంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హైద్రాబాద్ మహా నగరంలో విగ్రహ ఏర్పాటు చేస్తామనడం ఆనందకరమన్నారు. అదే విదంగా గోర్ బోలి బాషను 8వ షెడ్యూల్లో చేర్పించడానికి కేంద్రానికి సహకరిస్తామనడ%శీ% ఇంకా అద్భుతమని, రెవెన్యూ తాండలకు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించి లంబాడి బిడ్డలను ఆదుకుంటామని కూడా రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గం ఆమోదం తెలపడాన్ని సహకరిస్తామని చెప్పడం మంచి విషయమన్నారు. అదే విదంగా ప్రభుత్వం లంబాడిలకు వేరుగా బడ్జెట్ నీ కేటాయిస్తామని చెప్పడం సంతోషకరమన్నారు. మిర్యాలగూడలో సేవాలాల్ జయంతినీ ప్రజా నాయకుడు, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో వేల సంఖ్యలో అంగరంగా వైభావంగా నిర్వహిస్తామని అన్నారు. బిఆర్ఎస్ లంబాడిలను రిజర్వేషన్ పేరిట, 3ఎకరాల గిరిజన యూనివార్సిటీ పేరిట, ఇలా ఎన్నో హామీలతో మోసం చేసింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. కార్యక్రమంలో నాగునాయక్, మాన్యనాయక్, సీతారాంనాయక్, చక్రినాయక్, బాలునాయక్, కిషన్ నాయక్, సైదానాయక్, అశోక్ నాయక్, కోటేష్ నాయక్, బాలు నాయక్, కృష్ణనాయక్, హుష్య నాయక్, భాస్కర్ నాయక్, అంజినాయక్, సంతోష్ నాయక్, రమేష్ నాయక్, శివ నాయక్, చందునాయక్, రామునాయక్, మహేష్ నాయక్, రాకేష్ నాయక్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నదాతలను ఆగం చేసే విధంగా కాంగ్రెస్ బడ్జెట్.. హరీశ్‌రావు

**హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :**



రాష్ట్రంలోని అన్నదాతలను ఆగం చేసే విధంగా కాంగ్రెస్ బడ్జెట్ ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం హరీశ్‌రావు మీడియా తో మాట్లాడారు.రైతులకు చాంతాడంత చేస్తామని చెప్పి చెంచాడంత కూడా నిధులు కేటాయించలేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రైతులను ఆగం చేసేలా ఈ బడ్జెట్ ఉంది. రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రజలను తీవ్ర నిరాశపరిచింది. రాష్ట్రంలో ప్రజా పాలన అభాసుపాలైంది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రతి రోజూ సీఎం ప్రజా దర్బార్ నిర్వహిస్తామన్నారు. వాగ్దాన భంగంతో కాంగ్రెస్ పాలన ప్రారంభమైంది. గ్యారెంటీల అమలు విషయంలో ప్రజలకు స్పష్టత ఇవ్వలేకపోయారు. అన్నదాతలను ఆగంజేసే విధంగా కాంగ్రెస్ బడ్జెట్ ఉంది. రైతులకు బడ్జెట్‌లో నామమాత్రపు కేటాయింపులు ఉన్నాయి. వ్యవసాయ రంగానికి రూ. 19,746 కోట్లు పెట్టారు. వీటిలో జీతాలకే రూ. 3 వేల కోట్లు పోతాయి. మిగిలిన రూ. 16 వేల కోట్లతో రైతులకు ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తారు..? కోటి 50 లక్షల ఎకరాల భూమికి రైతు భరోసాకే రూ. 22,500 కోట్లు కావాలి. డిసెంబర్ 9న రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని మాట తప్పారు. రూ. 2 లక్షల రుణమాఫీకి రూ. 40 వేల కోట్లు అవసరం.. కానీ బడ్జెట్‌లో పైసా కేటాయించలేదు. అన్ని రకాల పంటలకు బోనస్ ఇస్తామన్నారు. దీనికి రూ. 15 వేల కోట్లు అవసరం. ఇవన్నీ అమలు చేయాలంటే రూ. 82 వేల కోట్లు కావాలి. బడ్జెట్‌లో కేటాయించింది కేవలం రూ. 16 వేల కోట్లు మాత్రమే. కాంగ్రెస్ పార్టీ రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారంలో అబద్దాలు చెప్పారు.. నిండు అసెంబ్లీలోనూ అబద్దాలు చెప్పారని హరీశ్‌రావు మండిపడ్డారు. రాష్ట్రంలో రైతులకు 24 గంటల కరెంట్ వస్తుందా..? ఎక్కడ కూడా 15 గంటలకు మించి కరెంట్ రావడం లేదు. ఏ సబ్ స్టేషన్‌కైనా వెళ్దామని కాంగ్రెస్ నేతలకు చాలెంజ్ విసురుతున్నా. గత కాంగ్రెస్ పాలనలో ఉచిత కరెంట్ అంత ఉత్త కరెంట్. బీఆర్ఎస్ పాలనలో ఉచిత కరెంట్‌తో రైతులు ఆనందంగా ఉన్నారు. చెరువులు బాగు చేసి, ఉచిత కరెంట్ ఇచ్చి రైతును రాజును చేసింది కేసీఆర్. రైతును మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. శ్వేతపత్రాల పేరుతో కాంగ్రెస్ కాలం గడుపుతోంది. 6 గ్యారెంటీలకు చట్టం చేస్తామన్న మాటలు ఏమయ్యాయి. కొండంత ఆశ చూపి గోరంత కూడా చేయలేదు. రుణమాఫీకి బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదు. నిరుద్యోగ భృతి గురించి బడ్జెట్‌లో ప్రస్తావన లేదు అని హరీశ్‌రావు నిలదీశారు.

# ఈ శతాబ్దంలోనే మానవజాతి అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొన్నది : ప్రధాని నరేంద్ర మోదీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



మానవజాతి ఈ శతాబ్దంలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొన్నదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల చివరిరోజున ప్రధాని లోక్‌సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల దేశంలో సంస్కరణలు, పనితీరు, పరివర్తనతో సాగాయన్నారు. సంస్కరణలు తీసుకురావడం, పనులు చేయడం, కళ్ల ముందు మార్పు రావడం చాలా అరుదు అన్నారు. 17వ లోక్‌సభకు అవసరమైన ఆశీర్వాదాలను దేశం కొనసాగిస్తుందని తాను విశ్వసిస్తున్నానన్నారు. గతంలో లోక్‌సభ స్పీకర్‌గా వ్యవహరించిన సుమిత్రా మహాజన్ పలు సందర్భాల్లో సరదాగా మాట్లాడే వారని.. ప్రస్తుత స్పీకర్ ఓం బిర్లా ముఖం ఎప్పుడూ నవ్వుతూ కనిపిస్తుందన్నారు.అనేక సందర్భాల్లో స్పీకర్ సభను స్ఫూర్తివంతంగా నడిపించారన్నారు. ఓపికగా, విజ్ఞతతో సభను నడిపించారని.. అందుకు రుణపడి ఉంటానన్నారు. ప్రధాని మోదీ ఐదేళ్లలో మానవ జాతి ఈ శతాబ్దంలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ఎదుర్కొందన్న ఆయన.. ఎవరు బతుకుతారు.. ఎవరు బతకగలరు.. ఎవరైనా ఎవరినైనా కాపాడగలరో లేదో.. అనే పరిస్థితి ఎదురైందంటూ కరోనా పరిస్థితులను గుర్తు చేశారు. అలాంటి పరిస్థితుల్లో సభకు రావడం కూడా రిస్క్‌తో పని అన్న ప్రధాని.. ఆ సమయంలోనూ సభా కార్యక్రమాలను నిర్వహించారంటూ ప్రశంసించారు. కొవిడ్ సమయంలో ఎంపీ ఫండ్స్‌ను విడిచిపెట్టే ప్రతిపాదన వచ్చిన సమయంలో ఏకగ్రీవంగా మద్దతు తెలిపారంటూ కృతజ్ఞతలు తెలిపారు.దేశ ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని, సమాజానికి విశ్వాసం కల్పించేందుకు ఎంపీలు తమ జీతాలను 30శాతం తగ్గించాలని నిర్ణయించారన్నారు. కొత్త పార్లమెంటు భవనం కావాలని అందరూ చర్చించుకున్నారని.. కానీ మీ నాయకత్వమే ఈ పనిని ముందుకు తీసుకెళ్లిందన్న ఆయన.. దాని ఫలితమే నేడు దేశానికి కొత్త పార్లమెంటు భవనం వచ్చిందన్నారు. పార్లమెంటు కొత్త భవనంలో సెంగోల్‌ను వారసత్వ సంపదగా నిలిపేందుకు, స్వాతంత్ర్య తొలి క్షణాన్ని సజీవంగా ఉంచేందుకు కృషి చేశారన్నారు. ఇది భారతదేశం రాబోయే తరాలను స్వాతంత్ర్యం తొలినాటి క్షణాలతో ఎల్లప్పుడూ అనుబంధంగా ఉంచుతుందన్నారు.ఇది దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు స్ఫూర్తినిస్తుందన్నారు. అందరి ఉమ్మడి కృషితో 17వ లోక్‌సభలో 97శాతం పని జరిగిందని.. ఇది స్వతహాగా సంతోషించదగ్గ విషయమన్నారు. ఏడు సెషన్లు 100 శాతం కంటే ఎక్కువ ఉత్పాదకతను కలిగి ఉన్నాయని.. రాత్రంతా మేల్కొని కూర్చుని ప్రతి ఎంపీ అభిప్రాయాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకునే ప్రయత్నం చేశారన్నారు. ఇంతటి విజయం సాధించిన ఎంపీలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. తొలి సెషన్‌లో ఉభయ సభల్లో 30బిల్లులు ఆమోదం పొందాయని.. ఇది రికార్డు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సంబురాలు చేసుకునే అవకాశం రావడం మనందరి అదృష్టమన్నారు.

# అణగారిన ప్రజల కోసం పోరాడిన నేత తాండ్రకుమార్

### ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వస్కుల

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**




ఎంసీపీఐయు నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎంసీపీఐయు పోలిట్ బ్యూరో సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి, అమరజీవి తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి సభ కరపత్ర ఆవిష్కరణ మిర్యాలగూడ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం ముందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మట్టయ్య, ఎంసీపీఐయు నల్గొండ జిల్లా కార్యదర్శి సైదమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు కాశి గోపి మాట్లాడుతూ తాండ్ర కుమార్ ఎంసీపీఐయు రాజకీయ విధానంలో భాగంగా దేశంలో రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి సోషలిస్టు రాజ్యస్థాపనే కావాలంటే ముందుగా ఐక్యత కావాలని ప్రయత్నాలు సాగించారని దేశ జనాభాలో 93 శాతంగా ఉన్న బహుజన ప్రజానీకానికి రాజ్యాధికారం కావాలని అణగారిన ప్రజల పక్షాన ఉండి పోరాటం చేసిన కమ్యూనిస్టు నాయకుడు తాండ్రకుమార్ ఆయన అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మద్దికాయల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి పోరాట తత్వాన్ని ఉనికి పుచ్చుకొని బహుళ పోరాటాలకు నాయకత్వం వహించిన ప్రజల మనిషి తాండ్ర కుమార్ ఆయన అన్నారు కామ్రేడ్ తాండ్ర కుమార్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా మియాపూర్ లో ఎంసీపీఐయు రాష్ట్ర కమిటీ నాయకత్వంలో జరిగే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద పాసిస్ట్ నిరసనగా మియాపూర్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలోఎంసీపీఐయు జిల్లా నాయకులు వీరయ్య, సత్యం, భరత్, కిరణ్, లింగమ్మ, జ్యోతి, సుందర్, సందీప్, నాగరాజు, మౌనిక పాల్గొన్నారు.

# మల్లమ్మ మృతి పట్ల భాస్కర్ రావు సంతాపం

**మాడుగులపల్లి, అక్షిత న్యూస్ :**

మిర్యాలగూడ నియోజకవర్గంలో మాడుగులపల్లి మండలంలోని బొమ్మకల్ గ్రామానికి చెందిన రెడ్డెపాక మల్లమ్మ (70) శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు బొమ్మకల్ గ్రామానికి చేరుకొని మల్లమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాస్కర్ రావు వెంట మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, పాక్స్ చైర్మన్ జెర్రిపోతుల రాములు గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మారుతి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎల్పీజీ గ్యాస్ ఆధార్ లింక్ 85 శాతం పూర్తి..తహసీల్దార్ హరిబాబు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం, పట్టణంలో ఎల్పిజీ గ్యాస్ నెంబర్ కు సెల్ ఫోన్ నెంబర్, ఆధార్ నెంబర్ లింక్ పనులు 85శాతం పూర్తయ్యాయని తహసీల్దార్ ఎన్. హరిబాబు తెలిపారు. శనివారం మిర్యాలగూడ మండలంలోని యాద్గారుపల్లి ఉట్లపల్లి, తుంగపాడు, శ్రీనివాస్ నగర్, గూడూరు, రాయినిపాలెం గ్రామపంచాయతీలలో డాటా సేకరణ, నెంబర్ల లింక్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 7293 ఎల్పిజీ కనెక్షన్లలో 5,093 పూర్తయ్యాయని, 2200 చేయాల్సి ఉందని, మిర్యాలగూడ పట్టణంలో 8,562లలో 5,225 పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 3,000 సాయంత్రం కల్లా పూర్తి చేయాలని కోరామన్నారు.

# ఉమ్మడి మద్దూర్ మండల అభివృద్ధి కోసం 183 కోట్ల మంజూరు

### కొడంగల్ నారాయణపేట 69 జీవోను అమలు చేస్తూ, పరిపాలన అనుమతులు

### కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు



**కోడంగల్,అక్షిత ప్రతినిధి:**

కొడంగల్ నియోజకవర్గం ఉమ్మడి మద్దూర్ మండల అభివృద్ధి కోసం 183 కోట్ల రూపాయలను మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మద్దూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేస్తున్నారని వారి పేర్కొన్నారు. కొడంగల్ అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక అధికారి నియమించారు. కొడంగల్ నారాయణపేట 69 జీవోను అమలు చేస్తూ, పరిపాలన అనుమతులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నర్సిములు, జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమావేశంలో పాల్గొన్నారు...

# హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి

**అందోలు, అక్షిత ప్రతినిధి:**

జోగిపేట పోలీస్ స్టేషన్ పరిధిలో హైవే పెట్రోలింగ్ పోలీస్ ఇన్ చార్జింగ్ గా విధులు నిర్వహిస్తున్న పాపయ్యకు హెడ్ కానిస్టేబుల్ గా ఎస్పీ ఆఫీసు నుంచి పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. శనివారం జోగిపేట పోలీస్ కార్యాలయంలో సీఐ అనిల్ కుమార్ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి పొందిన పాపయ్యకు డిపార్ట్మెంట్ గుర్తింపు పట్టిలను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా ఉన్నతాధికారుల ఆదేశానుసారం నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉద్యోగంలో పనిచేసే ప్రతి ఒక్కరికి ఉన్నత స్థాయికి చేరే అవకాశాలు ఉంటాయన్నారు. అనంతరం పాపయ్య మాట్లాడుతూ పోలీసు ఉద్యోగంలో చేరిన నాటి నుండి ఉన్నత అధికారుల ఆశీస్సులతోనే పదోన్నతులు పొందుతున్నానని చెప్పారు. జిల్లా ఎస్పీ రూపేష్, డీస్పీ రమేష్ , సీఐ అనిల్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలిపారు.



# సమిష్టిగా కలిసి న్యాయం జరిగే దాకా కొట్లాడుదాం -మాజీ ఎమ్మెల్యే నన్నపునేని

**వరంగల్ , అక్షిత బ్యూరో:**



40 వ డివిజన్ కార్పొరేటర్ మారుపల్ల రవి ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై మాట్లాడుతు ఈ ఎన్నికల్లో కార్యకర్తలు చాలా కష్టపడ్డారు కష్ట పడిన ప్రతి కార్యకర్తకు నా రెండు చేతులు జోడించి నమస్కరిస్తున్నానని కార్యకర్తలే నా బలం, కార్యకర్తలకు ఎం చిన్న హాని జరిగిన ఊరుకునేది లేదనీ ఎంతటికైనా కొట్లాడటానికి సిద్ధం,వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను నా గుండెల్లో పెట్టుకొని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాదనీ,నా ఎన్నికల్లో కార్యకర్తలు చాలా కష్ట పడ్డారు కష్టపడిన ప్రతి కార్యకర్తకు నా జీవితం మొత్తం రుణపడి ఉంటానని పార్టీ కి కార్యకర్తలే పునాదులు లాంటి వారు ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాది,బిఆర్ఎస్ పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్ము లాంటి వాళ్లనీ,కార్యకర్తలు ఎవరు కూడా ఓడిపోయాము అని దిగులు చెందకుండా ధైర్యంగా ముందుకు నడువండనీ, పార్టీ ని నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లవేళలా ప్రతి నిమిషం అందుబాటులో ఉంటామనీ,అంతేకాకుండా మీకు ఎం చిన్న ఆపద వచ్చిన తోడుగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ మారుపల్ల రవి, డివిజన్ అధ్యక్షుడు పూజారి విజయ్, డివిజన్ ఇంచార్జ్ వొగిలిశెట్టి అనిల్, మాజీ కార్పొరేటర్ భాగ్యలక్ష్మిరవి, వనం మధు, వనం కుమార్, కోరే కృష్ణ, యేర కోటేశ్వర్, ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు,యూత్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల శిక్షణ సమర్థవంతంగా ఇవ్వాలి

నియోజక వర్గాల్లో

పటిష్ఠ శిక్షణ అందించాలి

జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.



**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సిబ్బందికి సమర్థవంతంగా శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ల శిక్షణ శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావ్వివకుండా సమర్థవంతంగా శిక్షణ అందించాలని అలాగే మాక్ పోల్ శిక్షణ ను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని నియోజక వర్గాల్లో శిక్షణ పొందిన మాస్టర్ ట్రైనర్లు పూర్తి స్థాయిలో శిక్షణను అందించాలని అన్నారు. ఎన్నికల్లో లోటుపాట్లు లేకుండా నిర్వహణ సిబ్బంది శిక్షణ పైనే ఆధారపడి ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించి రాష్ట్ర అవార్డు పొందడం జరిగిందని, ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్స్ జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిదంగా అసెంబ్లీ ఎన్నికలు సూర్యాపేట జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించటానికి సహకరించిన, ఎన్నికల సిబ్బందికి జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ పథకం పై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**17న గ్రామ సభలు చేపట్టాలి.**

**జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్.**

**సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో విశ్వ కర్మ పథకం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో విశ్వ కర్మ పథకం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామీణ ప్రాంతంలో ఈ పథకాన్ని ఎక్కువగా తీసుకెళ్లాలని ఆదిశగా ఈ నెల 17 న గ్రామ సభలు ఏర్పాటు చేసి పథకం అవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలని కమిటీ సభ్యులు, అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం విశ్వ కర్మ పథకం గత 17 సెప్టెంబర్ 2023న ప్రారంభించారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఏ కులస్తులైన చేతి వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారు అర్హులని, ఇంట్లో ఉద్యోగం ఉన్నవారు అర్హులుకారని అలాగే ఒకే ఇంట్లో ఇద్దరికి పథకం వర్తించదని సూచించారు. లబ్ధిదారులకు శిక్షణ తదుపరి చేస్తున్న వృత్తికి సబందించి నైపుణ్యతను పెంచే శిక్షణ తో పాటు ఉచితంగా పనిముట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. తదుపరి లబ్ధిదారులకు బ్యాంకు ల నుండి రికవరీ పద్ధతిలో రుణాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో బ్యాంక్ అధికారులు రుణాలు అందించేందుకు ముందుకు రావాలని అన్నారు. విశ్వ కర్మ పథకంలో కేంద్ర ప్రభుత్వం 18 రకాల అంశాలకు సంబంధించిన పనులు అనగా వడ్రంగులు, పడవల తయారీ దారులు, ఆయుధ/ కవచ తయారీదారులు, కమ్మరులు,సుత్తి , ఇంకా పరికరాల తయారీదారులు, తాళాల తయారీ దారులు, బంగారం పనిచేసే వారు, కుమ్మరులు, శిల్పులు, చర్మకారులు/పదరక్ష ల తయారీ దారులు, తపి పని దారులు, గంప/చాపలు/చీపురులు తయారు చేసేవారు, కొబ్బరి నారతో తయారు అయ్యే వస్తువులను చేసే వారు, క్షురకులు,పూల మాలలు అల్లే వారు, రజకులు, దర్జీలు, చేపల వలలు తయారు చేసే వారు అర్హులని అన్నారు. గ్రామీణ, పట్టణ పేద చేతి వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఇప్పటివరకు 3916 దరఖాస్తులు అందాయని , దరఖాస్తు చేయదలచిన వారు సి.ఎస్.సి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పథకం అవగాహన కొరకు నియమించిన అధికారులు, కమిటీ సభ్యులు గ్రామ సభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

# నల్లగొండ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా తెరపైకి కొత్త వ్యక్తి

- రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తిని తెరపైకి తెచ్చిన జగదీష్ రెడ్డి

- జిల్లాలో గుత్తా అధిపత్యానికి చెక్ పెట్టేందుకు మాజీ మంత్రి భారీ స్కెచ్

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున టికెట్ దక్కించుకొని తన కుమారుడిని బరిలోకి దింపాలని ఓ సీనియర్ నేత తీవ్రంగా ప్రయత్నం చేస్తుండగా.. ఎలాగైనా ఆయనకు టికెట్ రాకుండా అడ్డుకోవాలని మరో నేత అదే స్థాయిలో ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలోనే నల్గొండ పార్లమెంట్లో అత్యధిక ఓట్లు కలిగిన గిరిజన సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తిని బరిలో దించితే జనరల్ సీట్లో గిరిజన అభ్యర్థులకు అవకాశం ఇచ్చామని సానుభూతి, అదే సమయంలో సీనియర్ నేతకు కూడా చెక్ పెట్టినట్లు అవుతుందని గుత్తాకు వ్యతిరేకంగా ఓ నాయకుడు పావులు కదుపుతున్నారు.




### గుత్తాకు చెక్ పెట్టేందుకే..

నల్గొండ పార్లమెంట్లో ఎలాగైనా గుత్తా సుఖేందర్ రెడ్డి తన తనయుడు గుత్తా అమిత్ రెడ్డిని బీఆర్ఎస్ నుంచి బరిలోకి దింపాలనే పట్టుదలతో ఉన్నారు. కానీ ఆ ప్రయత్నానికి చెక్ పెట్టాలని మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. పార్లమెంట్ పరిధిలో ఏడు స్థానాలలో కేవలం సూర్యాపేట మాత్రమే బీఆర్ఎస్ చేతిలో ఉంది. ఈ పరిస్థితులలో సుఖేందర్ రెడ్డి తనయుడు అమిత్ రెడ్డికి ఎంపీ టికెట్ ఇచ్చి గెలిపిస్తే అందరిపై పెత్తనం చెలాయించి జిల్లాలో తన ప్రత్యేక వర్గాన్ని పెంచి పోషిస్తారని చర్చ జరుగుతుంది. దీనికి అడ్డుకట్ట వేయాలంటే కేవలం ఆయనకు టికెట్ రాకుండా అడ్డుకోవడం సరైన మార్గమని వాళ్లంతా భావిస్తున్నారని తెలుస్తోంది. అంతేకాకుండా ఆ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు జగదీష్ రెడ్డి ప్రయత్నానికి మద్దతుగా నిలుస్తున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికలలో గుత్తా సుఖేందర్ రెడ్డి వర్గం అంతా ఇతర పార్టీలోకి వెళ్లిపోవడం, అది కూడా పూర్తిగా ఆయన కనసన్నలోనే జరిగిందని విషయం అప్పట్లో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఓటమికి గుత్తా కూడా ప్రధాన కారణమని ఆ మాజీలు భావిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ గుత్తాకు చెక్ పెట్టాల్సిందేనని వాళ్లంతా బలమైన నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

### తెరపైకి గిరిజన ఓ డాక్టర్

వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో నల్గొండ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థిగా ఓ గిరిజన డాక్టర్ ను పోటీ చేయించాలని ఆ పార్టీ జిల్లా నేతలు భావిస్తున్నట్లు సమాచారం. పార్లమెంటు పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాలలో నల్లగొండ అసెంబ్లీ మినహాయిస్తే మిగతా దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ, సూర్యాపేట నియోజకవర్గాలలో సుమారు 5 నుంచి 6 లక్షల ఓటు బ్యాంకు కలిగిన విషయం అందరికీ తెలిసిందే. మిర్యాలగూడ నియోజకవర్గానికి చెందిన ఆ వైద్యుడికి నల్గొండ పార్లమెంటు పరిధిలో ఉన్న అన్ని గిరిజన గ్రామాల్లో మంచి పేరు ప్రఖ్యాతులున్నాయి.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయన వైద్య సేవలు విస్తృతంగా అందిస్తున్నారని తెలిసిందే. ఇతర జనాల్లో కూడా ఓ మంచి డాక్టర్ గా గుర్తింపు ఉంది. ఆయన కుటుంబానికి రాజకీయ నేపథ్యంతో పాటు, ఆ స్థానాలలో కుటుంబ సభ్యులు ఉన్నారని తెలుస్తోంది. జనరల్ స్థానంలో గిరిజన అభ్యర్థి నిలబెడితే ఆ వర్గాలు తమ మనిషి అని గుండెకు హత్తుకుని చేరదీసే అవకాశం ఉందని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నట్లు వినికిడి. అంతే కాకుండా జనరల్ స్థానంలో గిరిజనులకు అవకాశం ఇచ్చామని చెప్పుకోవడానికి తమ పార్టీ కూడా ఒక అవకాశం దొరుకుతుందని నేతలు భావిస్తున్నారని వినికిడి.

### నలుగురు ఎమ్మెల్యేలు సంప్రదింపులు

బీఆర్ఎస్ పార్టీ తరపున నల్గొండ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలోకి దింపాలనుకుంటున్న ఆ గిరిజన డాక్టర్ ను ఇప్పటికే నలుగురు మాజీ ఎమ్మెల్యేలు సంప్రదించి చర్చలు జరిపినట్లు సమాచారం. అయితే వాళ్ళ మధ్య సానుకూలమైన చర్చ జరిగినప్పటికీ ఎన్నికలలో అవసరమైన ఆర్థిక వనరుల పరిస్థితి కూడా కొంత జరిగినట్లు తెలిసింది. కొంత ఆర్థిక వనరులను మీరు సమకూర్చుకుంటే మిగతా వాటి పరిస్థితి పార్టీ చూసుకుంటుందని ఆ మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ ను నచ్చ చెప్పినట్లు తెలిసింది. కానీ ఆర్థికపరమైన విషయాలు చర్చి జరిగిన సందర్భంలో ఆ స్థాయిలో తాను భరించలేనని సాధ్యం కాదని కూడా నేతలకు డాక్టర్ చెప్పినట్లు సమాచారం. అయినప్పటికీ మరొకసారి ఆలోచించాలని నేతలు డాక్టర్ ను సూచించినట్లు తెలిసింది. పోటీ చేయడానికి ఆసక్తిగా ఉన్నప్పటికీ ఆర్థికంగానే ఆయన కొంత ఆలోచన చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

## అక్రమ కట్టడాల పైన చర్యలు తీసుకోవాలి... నార్లగిరి రామలింగం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

అక్రమ కట్టడాలను అరికట్టకుండ చోద్యం చూస్తున్న బల్దియా సిబ్బంది నిర్లక్ష్యం పై బిజెపి సీనియర్ నాయకుడు మాజీ కార్పొరేటర్ నార్లగిరీ రామలింగం క్షేత్ర స్థాయి పరిశీలన చేసి మాట్లాడుతూ హనుమకొండ 61వ డివిజన్ లో అక్రమంగా కట్టడాలు వెలుస్తున్నాయని దీనిపైన టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ అనేక రోజుల నుండి ఇక్కడ మురికి నీళ్లు నిల్వ ఉండడంతో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని అదే కాకుండా ఈ డ్రైనేజ్ మురికి నీళ్లలో పెరిగిన చేపలను రోజు మద్యం షాపుల దగ్గర జీవనం గడుపుకునే వారు ఫ్రై చేసే అమ్ముతున్నారనీ. దీనిపైన కూడా మున్సిపల్ అధికారులు పట్టింపు లేకుండా ఉన్నారనీ తక్షణమే ఈ అక్రమ కట్టడాల పైన విచారణ జరిపించాలనీ . అదేవిధంగా మురుగు నీటి నిలువ లేకుండా చూసుకోవలసిన బాధ్యత మున్సిపల్ అధికారులదనీ. జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి అక్రమ కట్టడాలు పైన విచారణ జరిపించి బాధ్యులు గా ఉన్న వారి పైన కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నారు. లేనియెడల మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగుతామని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రవి హాలీం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## మామూనూర్ పిటిసి లో డ్రిల్ నర్సరీ ప్రారంభించిన సిపి





**వరంగల్, అక్షిత బ్యూరో:**

మామూనూర్ పోలీస్ శిక్షణ కేంద్రంలో నూతనంగా నిర్మించిన డ్రిల్ నర్సరీ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ప్రారంభించారు. పోలీస్ శిక్షణ సమయంలో పోలీస్ సిబ్బందికి పోలీస్ డ్రిల్ పై మరింత పట్టు సాధించే రీతిలో పరేడ్ మైదానం ప్రాంగణంలో నూతనంగా డ్రిల్ నర్సరీ ని నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ నర్సరీ లో డ్రిల్ శిక్షణ అందించే తీరును అధికారులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో పిటిసి ప్రిన్సిపాల్ పూజా ఇంజారపు , క్రైం డీసీపీ దాసరి మురళీధర్ తో పాటు ఏసీపీలు, పిటిసి డి. ఎస్. పి, ఆర్. ఐలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్. ఎస్. ఐ, ఎస్. ఐ లు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథక సమాచారాన్ని లబ్ధిదారులకు వివరిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య



**వరంగల్, అక్షిత బ్యూరో:**

గృహ జ్యోతి పథకంలో భాగంగా స్వీకరించిన దరకాస్తులలో తప్పిన సమాచారాన్ని ప్రజల నుండి సేకరిస్తున్న తీరును 33 డివిజన్ శాంతినగర్ లోని మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్ లో, 34 డివిజన్ శివనగర్ లోని కార్మిక సంఘ భవనంలో పరిశీలించి తగు సూచనలిస్తున్న జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఇతర అధికారులు.

## నా కార్యకర్తల మీద ఈగ కూడా వాళకుండా చూసుకునే బాధ్యత నాది... మాజీ ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ ,అక్షిత బ్యూరో:**

12 వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవితరాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ఈ విధంగా మాట్లాడుతు నా కార్యకర్తల మీద ఈగ కూడా వాళకుండా చూసుకునే బాధ్యత నాది, నా కార్యకర్తకు ఎలాంటి చిన్న హాని జరిగిన నేను ఎంతటి కొట్లాటకు అయినా సిద్ధంగా ఉంటాను,పార్టీ కి కార్యకర్తలే పునాదులు లాంటి వారు ప్రతి కార్యకర్తను కాపాడుకునే బాధ్యత నాది,బిఆర్ఎస్ పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్ము లాంటి వాళ్లు,కార్యకర్తలు ఎవరు కూడా ఓడిపోయాము అని దిగులు చెందకుండా ధైర్యంగా ముందుకు నడువండి, పార్టీ ని నమ్ముకున్న కార్యకర్తలకు ఎల్లవేళలా ప్రతి నిమిషం అందుబాటులో ఉంటాము,అంతేకాకుండా మీకు ఎం చిన్న ఆపద వచ్చిన తోడుగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ కావటి కవితరాజు యాదవ్, డివిజన్ అధ్యక్షుడు సోల రాజు, ,పొగాకు సదనంద%శీ%, రాంకీ యాదవ్, జూలూరి వాసు, ఐలయ్య ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




## ఘంటసాల స్వరాభిషేకం



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

పద్మశ్రీ ఘంటసాల 52వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం రాత్రి స్థానిక మిర్యాలగూడలోని ఆర్య సమాజ మందిర్లో స్వరాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ ఘంటసాల బోయినపల్లి భుజంగారావు, సినీ నిర్మాత, నటుడు మూసా అలీ ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ కల్చర్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసచారి, కందుకూరి సుదర్శన్ మాట్లాడుతూ ఘంటసాల కొన్ని వేల పాటలు పాడి సినిమా రంగానికి విశేష కృషి చేశారని నేటి తరంలో కూడా ఇప్పటికీ ఘంటసాల పాటలు అంటే అభిమానించని వారుండరని, గొప్ప అమర గాయకుని స్మరించుకోవటం తెలుగు వారికి గర్వకారణమన్నారు. కార్యక్రమంలో గాయనీ గాయకులు ఘంటసాల పాటలు పాడి వినిపించిన వారందరిని ప్రముఖుల చేత సన్మానించారు.

## పిచ్చికుక్కల స్వైర విహారం





మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ మండలంలోని జంకుతండాలో పిచ్చికుక్కల స్వైర విహారం చేస్తున్నాయి. కుక్కలు పెద్దలు,పిల్లలపై దాడులకు పాల్పడుతున్నాయి. దీంతో గ్రామ ప్రజలు ఆందోళనకు గురౌతున్నారు. మూడు రోజుల క్రితం దనావత్ సైద కుమారుడు సాగర్ పై దాడి చేసి కరవగా, శనివారం మెరావత్ నెహ్రూ భార్య కుమారిని ఇంట్లో వచ్చి కరిచాయి. దీంతో తండాలో కుక్కల దాడితో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అదికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న మంత్రి



అందోలు, అక్షిత ప్రతినిధి:

రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదివారం అందోలు నియోజకవర్గ పరిధిలోని మునిపల్లి మండలంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 11:10 గంటలకు మునిపల్లి లోని మోడల్ పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు బుదెరా డిగ్రీ కాలేజీలో సిసి రోడ్ల నిర్మాణాలకు,12:30 గంటలకు కంకోల్ గ్రామంలో నూతన పిహెచ్ సీ నిర్మాణం, 1 గంటలకు పెద్ద చెల్మెడాలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణం, 2:30 గంటలకు తాటిపల్లి లోని కస్తూర్బా గాంధీ పాఠశాల భవన నిర్మాణం, 3 గంటలకు చీలపల్లి చౌరస్తా లో ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం వంటి పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసి సభలలో మాట్లాడనున్నారు. అనంతరం మంత్రి రోడ్డు మార్గాన సంగారెడ్డిలోని తన నివాసానికి చేరుకోనున్నారు.

## ఘనంగా స్వపరి పాలన దినోత్సవం

చిన్నకోడూరు, ఫిబ్రవరి 10 అక్షిత న్యూస్ :

మండల పరిధి రామునిపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది.విద్యార్థులే ఉపాధ్యాయులు మరియు ఉన్నత అధికారులు అయి తమ సహచర విద్యార్థులకు పాఠాలు బోధించి ఉపాధ్యాయ వృత్తిలో ప్రతిభను కనబరిచారు, ఇందులో డీఈఓ గా అభిరామ్ , డిప్యూటీ ఈవో గా అక్షయ్, ప్రధానోపాధ్యా యులుగా నిఖిలేష్, ఉపాధ్యాయులు గా దివ్యశ్రీ, రేవతి,రక్షిత,ప్రణవి,హరిని,సాత్విక, వైష్ణవి, సుచిత్ర,రాజుకుమార్,శివ కుమార్, రాముచరణ్ వ్యవహరించారు. ఆనంతరం ఏర్పాటుచేసిన కారక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశ్రీ, మాట్లాడుతూ విద్యార్థులు వాళ్ళ ప్రతిభను ఉత్తమంగా తీర్చిదిద్దారు అని సంబోధించారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర శర్మ, ఉమారాణీ,లక్ష్మయ్య,వనజ,బాలకృష్ణరెడ్డి,రాజు, తిరుపతి గార్లుబోధనలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించి వారిని అభినందించడం జరిగింది.




## ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మత్ హాలీ, ఆధ్వర్యంలో పాఠశాలలో తనిఖీ,





చిన్నకోడూరు, ఫిబ్రవరి 10 అక్షిత న్యూస్ :

మండల పరిధి రామునిపట్ల గ్రామంలో ఎన్ఎస్ యు ఐ ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ ఎస్ ప్రాథమిక పాఠశాల లు తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ హజ్మత్ అలీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు రావాలి పై చదువులు మరెన్నో చదువుకోవాలని అన్నారు. పాఠశాలలో వసతులు సక్రమంగా ఉన్నాయా, లేవా, మధ్యాహ్నం భోజనం, మంచి నీరు, వంటగది, పాఠశాల పరిశుభ్రత వసతులు సరిగా ఉన్నాయా లేవా అని పరిశీలించారు, ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రే మధు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్ల బదిలీ

అక్షిత న్యూస్ :

తెలంగాణలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 32 మంది డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేస్తూ రెవెన్యూ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. పలువురు అధికారులకు ప్రమోషన్లు ఇచ్చి బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. మరికొందరు డిప్యూటీ కలెక్టర్లు వెయిటింగ్‌లో ఉండగా పోస్టింగ్ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 132 మంది తహసీల్దార్లను ప్రభుత్వం బదిలీ చేసింది. మల్టీజోన్-1, మల్టీజోన్-2లో తహసీల్దార్లను బదిలీ ఉత్తర్వులు జారీ అయ్యాయి. మల్టీజోన్-1లో 84 మంది, మల్టీజోన్-2లో 48 మంది తహసీల్దార్లను బదిలీ చేస్తూ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు తహసీల్దార్లను బదిలీ చేసినట్లు పేర్కొన్నారు.

## లిఫ్ట్ ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి.. బిల్లును ఆమోదించిన యూపీ అసెంబ్లీ

లక్నో,అక్షిత న్యూస్ :

ఇకపై లిఫ్ట్ ఏర్పాటు చేయాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి. మరమ్మతులు చేయడంలో విఫలమైతే, ప్రమాణాలను విస్మరిస్తే యజమాని లేదా సంబంధిత సంస్థకు జరిమానా విధిస్తారు. లిఫ్ట్ ప్రమాదాలు నివారించేందుకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెచ్చిన లిఫ్ట్, ఎస్కలేటర్ బిల్లును ఆ రాష్ట్ర అసెంబ్లీ శనివారం ఆమోదించింది. ఇంధన శాఖ మంత్రి అరవింద్ కుమార్ శర్మ ఈ సందర్భంగా మాట్లాడారు. నోయిడాలో ఒక లిఫ్ట్ ప్రమాద సంఘటన తర్వాత ఎమ్మెల్యేలు ధీరేంద్ర సింగ్, పంకజ్ సింగ్ దీని కోసం ఒక చట్టం చేయాలని కోరినట్లు చెప్పారు. దీంతో పబ్లిక్ ప్రదేశాల్లో లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ బిల్లులో నిబంధన పెట్టినట్లు తెలిపారు. కాగా, లిఫ్ట్ ప్రమాదం జరిగినప్పుడు తక్షణ సమాచారం అందించడంతోపాటు బీమా, నష్ట పరిహారానికి సంబంధించిన నిబంధనలు కూడా ఈ బిల్లులో ఉన్నాయని మంత్రి అరవింద్ కుమార్ శర్మ తెలిపారు. బిల్లు చట్టంగా మారిన తర్వాత, ఇంధన శాఖ ఆమోదం పొందకుండా లిఫ్టులు, ఎస్కలేటర్లు ఏర్పాటు చేయడం సాధ్యం కాదన్నారు. లిఫ్టులు, ఎస్కలేటర్‌లను తయారు చేసే సంస్థలు, ఇన్‌స్టాల్ చేసే, నిర్వహించే ఏజెన్సీలు డైరెక్టరేట్ ఆఫ్ ఎలక్ట్రికల్ సేఫ్టీలో నమోదు చేసుకోవడం తప్పనిసరి అని అన్నారు. మరోవైపు రిజిస్ట్రేషన్‌ను ప్రతి ఐదేళ్లకోసారి రెన్యూవల్ చేసుకోవాల్సి ఉంటుందని శర్మ తెలిపారు. ప్రతి ఏటా తనిఖీ కోసం రూ. 1,500 రుసుము డిపాజిట్ చేయాలని చెప్పారు. మరమ్మతులు చేయడంలో విఫలమైతే, ప్రమాణాలను విస్మరిస్తే యజమాని లేదా సంబంధిత సంస్థకు జరిమానా విధిస్తారని అన్నారు. మహారాష్ట్ర, గుజరాత్, పశ్చిమ బెంగాల్, హర్యానాలో లిఫ్ట్‌లను ఏర్పాటు చేయడానికి సొంత చట్టాలు ఉన్నాయని గుర్తు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటి వరకు అలాంటి చట్టం లేకపోవడంతో ఈ బిల్లు తెచ్చినట్లు వెల్లడించారు. కాగా, ఉత్తరప్రదేశ్ లిఫ్ట్, ఎస్కలేటర్ బిల్లు 2024తోపాటు ఉత్తరప్రదేశ్ లోకాయుక్త,

## మూసీ అభివృద్ధికి రూ.1000 కోట్లు



హైదరాబాద్,అక్షిత న్యూస్ :

2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2,75,891 కోట్లతో మంత్రి భట్టువిక్రమార్క బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఇందులో మూసీ అభివృద్ధికి రూ.1000 కోట్లు ప్రతిపాదించారు. హైదరాబాద్ మెడలో అందమైన హారంలా మూసీ నదిని తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంటు ప్రాజెక్టులో భాగంగా పాదచారుల జోన్లు, పీపుల్స్ ప్లాజాలు, ఓల్డ్ సిటీలోని హెరిటేజ్ జోన్లు, హాకర్స్ జోన్లు, చిల్డ్రన్స్ థీమ్స్ పార్కులు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు అభివృద్ధి చేస్తామన్నారు. మూసీ నదిని, నదీ తీరాన్ని ఒక పర్యావరణహిత పద్ధతిలో సమగ్ర ప్రణాళికతో అద్భుతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. సాంస్కృతిక కట్టడాల పరిరక్షణ కూడా ఇందులో భాగంగా అమలు చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టు చార్మినార్ హైటెక్‌సిటీ, సాలార్‌జంగ్ మ్యూజియం వంటి పర్యాటక స్థలాలతో పోటీపడుతుందనడంతో ఎలాంటి సందేహం లేదన్నారు.

## ఢిల్లీకి రైతుల పాదయాత్ర.. ఆ జిల్లాల్లో ఇంటర్నెట్ బంద్..!



హైదరాబాద్,అక్షిత న్యూస్ :

కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఢిల్లీకి పాదయాత్ర నిర్వహించాలని సంయుక్త కిసాన్ మోర్చా గతేడాది పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. కనీస మద్దతు ధర, రుణాల రద్దు, విద్యుత్ రంగం ప్రైవేటీకరణ ఉపసంహరణ, రైతులకు పింఛన్లను డిమాండ్ చేస్తూ మరోసారి ఆందోళనకు రెడీ అయ్యారు. హర్యానా నుంచి రైతుల పాదయాత్ర ఢిల్లీకి చేరనున్నది. ఈ క్రమంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. అంబాలా, కురుక్షేత్ర, కైతాల్, జింద్, హిసార్, ఫతేహాబాద్, సిర్సాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపివేయాలని అధికార యంత్రాంగం నిర్వహించింది. మూడు రోజుల పాటు ఈ జిల్లాల్లో ఇంటర్నెట్ బంద్ చేయనున్నారు. సిర్సా, హిసార్, అంబాలా, జింద్, కైతాల్, కురుక్షేత్ర, ఫతేహాబాద్‌లో ఫిబ్రవరి 11 రాత్రి నుంచి ఫిబ్రవరి 13 అర్ధరాత్రి 12 వరకు ఇంటర్నెట్ సేవలు నిలిపివేయనున్నారు. ఫిబ్రవరి 13న ఢిల్లీకి పాదయాత్ర నిర్వహించాలని రైతు సంఘాలు ఇచ్చిన పిలుపునిచ్చిన నేపథ్యంలో హర్యానా పోలీసులు ప్రయాణికులకు పోలీసులు ముందుజాగ్రత్త చర్యగా ట్రాఫిక్ అడ్వైజరీ జారీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ప్రధాన రహదారులను ఉపయోగించాలని పోలీసులు ప్రజలకు సూచించారు. హర్యానా నుంచి పంజాబ్ వరకు అన్ని ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే పంజాబ్‌కు వెళ్లాలని సాధారణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు, ఎలాంటి హింసాకాండ జరగకుండా, ట్రాఫిక్, ప్రజారవాణా వ్యవస్థను సులభతరం చేసేందుకు పోలీసు యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భారీగా బలగాలను మోహరించినట్లు పేర్కొన్నారు.

## ఎక్కడ రాముడుంటాడో.. అక్కడ ధర్మం ఉంటుంది: ఎంపీ సత్యపాల్ సింగ్

న్యూఢిల్లీ,అక్షిత న్యూస్ :

అయోధ్యలో నిర్మించిన రామ మందిరం గురించి ఇవాళ లోక్‌సభలో స్వల్ప కాలిక చర్చ చేపట్టారు. బీజేపీ ఎంపీ సత్యపాత్ సింగ్ ఆ చర్చను ప్రారంభించారు. డీఎంకే నేతలు నిరసన వ్యక్తం చేస్తున్నా.. రాముడి అంశంపై చర్చ కొనసాగింది. రామకథను చర్చించడం వల్ల పార్లమెంటరీ నేతలకు పుణ్యం వస్తుందని ఎంపీ సత్యపాల్ అన్నారు. జనవరి 22వ తేదీన జరిగిన ప్రాణ ప్రతిష్ట గురించి మాట్లాడుతూ ఆ కార్యక్రమాన్ని వీక్షించడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. అయోధ్యలోని రామజన్మభూమిలో రాముడికి పూజలు చేయడం చరిత్రాత్మకమన్నారు. రాముడు ఎక్కడ ఉంటే అక్కడ మతం ఉంటుందని, ధర్మాన్ని నాశనం చేసినవాళ్లకు మరణం తప్పదని, ధర్మాన్ని కాపాడినవాళ్లకు రక్షణ ఉంటుందన్నారు. శ్రీరాముడిని కాంగ్రెస్ పార్టీ తిరస్కరించేందుకు ఆ పార్టీ ఈ పరిస్థితిలో ఉందని ఎంపీ సత్యపాల్ తెలిపారు.




# పర్యాటకులను ఆకర్షిస్తున్న చందంపేట గుహలు.. మన తెలంగాణలోనే!

గుహలంటే బెలుం గుహలేనా? గుహలంటే బొర్రా గుహలేనా? వీటిని మించి మైమరిపించి ఆహ్లాదాన్ని పంచే గుహలు మన దగ్గర కూడా ఉన్నాయి. కానీ అవి సరైన గుర్తింపునకు నోచుకోలేదు. పర్యాటక ప్రదేశాలుగా పేరుగాంచలేదు. వసతులుంటే వనాల్లోనే ఉండి హాయిని పొందే గుహలు తెలంగాణలో కూడా ఉన్నాయి. వీలైతే చందంపేట గుహల వైపు ఓ రౌండేసి రండి.. ఎంతటి ఆనందం పొందుతారో మీరే చూడండి..తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి అందాలకు కొదువే లేదు. ఎత్తైన కొండలు, గలగలపారే జలపాతాలు అడవుల సంగతైతే ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వీటితో పాటు దర్శనీయ స్థలాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి గుహలు . గుహలు అనగానే మనకు బొర్రా గుహలు , బెలుం గుహలు గుర్తొస్తాయి. తెలంగాణలో అద్భుతమైన కళాసంపద మాత్రమే కాదు అత్యద్భుతమైన శిలా సంపద కూడా ఉన్నది.

## చల్లని చందంపేట

కృష్ణానదీ లోయలో నల్గొండ జిల్లా చందంపేట మండలంలో ప్రపంచంలోని కొన్ని దేశాల్లో మాత్రమే ఉండే అరుదైన గుహలున్నాయి. ఐస్‌లాండ్లోని ఒక అగ్నిపర్వతంలో కరిగి చిమ్మిన లావా వేడి,వేగాలకు ఏర్పడిన భూమికి 400అడుగుల లోతున వున్న దిహ్నుకగిగుర్ అనే గుహ ప్రకృతే స్వయంగా వేసిన హరివిల్లు రంగులతో ఏర్పడి ఉంది. నల్గొండ జిల్లా చందంపేట మండలంలోని కాచరాజుపల్లికి దగ్గర వున్న గుట్టల వరుసలో మునులగుహగా పేరున్న గాజుబేడం గుహ ఆక్వామెరీన్ (నీలి ఆకుపచ్చ) రంగుతో మెరిసిపోతు కనపడుతుంది.గుహలోకి ప్రవేశించే మార్గం విశాలంగా ఉంటుంది. కళ్ళుచెదిరే రంగులగోడలు, అంతస్తుల గుహలు మనల్ని అబ్బురపరుస్థాయి. ఈ మునుల గుహ లేదా భావోజి గుహలో ఏర్పడిన గుహాంతర్భాగాలు సొరంగాలుగా, అంతస్తులుగా చక్కగా



చెక్కినట్టుగా రాతిగోడలు,అందమైన ఆకృతులు ఒకచోట ఎరుపు రంగు, మరొకచోట కొంచెం నారింజవర్ణం, గుహలో 90 శాతం ఆక్వామెరీన్(నీలి ఆకుపచ్చ)రంగుతో చాలా అందంగా కనపడుతున్నాయి. ఈ రాతిగోడలు ఇలా రంగులతో మెరిసిపోతున్నాయంటే అగ్నిపర్వతంలో లావా ప్రవాహంతో ఇట్లాంటి గుహలు ఏర్పడివుంటాయి. లావావేడికి కరిగిన వివిధ ఖనిజాలు కలిసిపోవడంతో ప్రాకృతికంగా గుహలగోడలకు ఈ రంగులు వచ్చి ఉంటాయి .ఈ గుహలోని రాళ్ళు ఖనిజసంపన్నమైనవి. ప్రభుత్వం వీటిని పరీక్షించి వీటిలోని ఖనిజాలను అన్వేషించాలి. అంతేకాదు దేశంలోనే అరుదైన ఈ గుహలకు మంచిదారులు వేసి విహార యాత్రాస్థలంగా రూపొందించాలి.ప్రభుత్వం దృష్టిపెడితే ప్రతిష్టాత్మకంగా మారడమే కాక రేపటి పర్యాటక సంపదకు కూడా మూలకారణం అయ్యే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. గుహలోని మార్గాలను అన్వేషిస్తే అనేకమైన కొత్తసంగతులు, ఆశ్చర్యపరిచే చారిత్రక విశేషాలు బయటపడే అవకాశాలున్నాయి. సహజమైన అందాలు%శా% పర్యాటకానికి అవసరమైన అన్ని హంగులనూ సొంతం చేసుకుంది చందంపేట మండలం.దేవరచర్లలోని పురాతన శివాలయంతో పాటు గాజు బేడం గుహలు, మునిస్వామి గుట్ట దగ్గర మునిస్వామి, ఏలేశ్వరంలో మల్లయ్యస్వామి ఆలయాలు పుష్కరాలకు వేదికలు. దేవరచర్ల సమీపంలోని మునిస్వామిగుట్టలో జలపాతం దగ్గరి శివలింగం ఆధ్యాత్మిక అనుభూతికి లోను చేస్తుంది. గాజు బెడం గుహలు కాచరాజుపల్లి అటవీప్రాంతంలో ఉన్నాయి. వైజాగ్ కాలనీ నుంచి కృష్ణానదిలో ప్రయాణిస్తే కొండల మధ్య కృష్ణా నది పరవళ్లు తీసే దృశ్యాలు పాపికొండలను తలపిస్తాయి.

## మైమరిపించే మైలారం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పాండవుల గుట్టకి చేరువలో ఉన్న మైలారం గుహలు లక్షల సంవత్సరాల నాటి ఆనవాళ్లకు, ప్రకృతి చెక్కిన అందాలకు ప్రతీకగా నిలుస్తున్నాయి. నల్లగుట్టలుగా పేరొందిన నల్లరాతి గుట్టలలో 3.5 కి.మీ. మేర ఈ సున్నపు గుహలు విస్తరించి ఉన్నాయి. ఇలాంటి గుహలు మన దేశంలో ఉత్తరాఖండ్, హర్యానా, మేఘాలయ, మధ్యప్రదేశ్ , చత్తీస్ ఘడ్, అండమాన్-నికోబార్ దీవులలో ఉన్నాయి. తెలంగాణలో ఉన్న సున్నపు గుహలు ఇవొక్కటే కావడం విశేషం. నల్లగుట్టల్లో గుహల లోపలికి సహజసిద్ధంగా ఏర్పడిన సొరంగాలు, ఆ సొరంగాల్లో రహస్య మార్గాలు ఉన్నాయి.గుహల పై భాగంలోని సున్నపురాతి పైకప్పుల నుండి సున్నపునీటితో జారిపడి గట్టిపడిన స్టాలక్టైట్స్ , వాటితో ఏర్పడిన వింతైన ఆకృతులున్నాయి. పరిసర ప్రాంతాల్లో ప్రకృతి సోయగాలు, ఎన్నో అపురూప దృశ్యాలు మనల్ని అబ్బురపరుస్తాయి. ఈ గుట్టలను ఆదిమానవుల ఆవాసాలుగా చరిత్రకారులు భావిస్తున్నారు. అందుకు నిదర్శనంగా ప్రాచీన శిలాయుగానికి చెందిన అనేక రాతి పనిముట్లు ఇక్కడ కనిపిస్తున్నాయి. ఈ గుహల్లో ఆర్కియన్ శిలలు ఉన్నాయి.కొన్నిచోట్ల గుహలు 10, 50, 100 అడుగుల విస్తీర్ణంతో, కొన్నిచోట్ల గుండ్రంగా, మరికొన్ని చోట్ల పొడవు గదుల్లా ఉన్నాయి. గుహ ప్రారంభంలో వెలుతురు ఉన్నప్పటికీ లోపలికి వెళ్తున్న కొద్దీ చిమ్మచీకటి కమ్ముకుంటుంది. అక్కడక్కడా గుట్ట పైభాగం నుంచి పడే సూర్యరశ్మి వల్ల గుహలో కాస్త వెలుతురు ఉంటుంది. గుహలో గుండుసూది వేసినా స్పష్టంగా వినిపించేంత నిశ్శబ్దం ఉంటుంది. గుహలో 20 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, చల్లని గాలి ఉంటాయి.ఈ గుహల్లో సున్నపు రాతి నీళ్ళు జారిపడి అనేక ఆకృతులు ఏర్పడ్డాయి. వాటిలో ఎగిరే పక్షులు, నగిషీలు, నేల మీద వాలిన డేగ, సింహం, మనిషి ముఖం వంటి ఆకృతులు ముఖ్యమైనవి. సున్నపు గుహలను అభివృద్ధి చేస్తే బొర్రా గుహలు, బెలూం గుహలను మైమరిపించేట్లు పర్యాటకులను ఆకట్టుకుంటాయనడంలో అతిశయోక్తి లేదు.

# ప్రాజెక్టుల అప్పగింత.. సమస్యలు

**కృష్ణానదిపై నిర్మించిన నీటిపారుదల ప్రాజెక్టులు, సంబంధిత ఇతర వ్యవస్థలను రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)కి అప్పగించడంతో తెలంగాణలో మరోసారి ఈ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం - 2014 కింద భారత ప్రభుత్వం కేఆర్ఎంబీ పరిధిపై (ఎస్‌వో 2042 ఈ తేదీ 2021 జూలై 15) ఉత్తర్వులు జారీచేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కృష్ణానదిపై నిర్మించిన దాదాపుగా అన్ని అంతర్రాష్ట్ర ప్రాజెక్టుల నిర్వహణ కేఆర్ఎంబీ చూసుకుంటుందని తెలియజేసింది. గోదావరి నదిపై ఉన్న ప్రాజెక్టులపై కూడా ఈ తరహా ఏర్పాటు ఉంది.కృష్ణా, గోదావరి నదులు రెండింటికీ బోర్డుల ద్వారా నిర్వహణ అనే ప్రత్యేక పరిస్థితి ఉంది. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు రెండు రాష్ట్రాల్లో అటుసగం, ఇటుసగం అన్నట్టుగా ఉండటం వల్ల సమస్య కొంచెం తీవ్రంగా ఉంది. అంతేకాకుండా కృష్ణానదికి సంబంధించి కొన్ని సున్నిత పరిస్థితుల వల్ల (ఉదాహరణకు పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ నిర్వహణ, కొత్త ఎత్తిపోతల పథకాలు, వీటి ద్వారా విద్యుత్తు తయారీ) పరిస్థితి సంక్లిష్టంగా తయారైంది. అందువల్ల ప్రస్తుతానికి మనం కృష్ణా ప్రాజెక్టులపైనే దృష్టి సారిద్దాం. అయితే నేడోరేపో గోదావరి ప్రాజెక్టులపై కూడా ఆలోచించాల్సి ఉంటుంది.**



గెజిట్ నోటిఫికేషన్ వెలువడగానే కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమ్మతి తెలిపింది. కానీ, తెలంగాణ అందుకు నిరాకరించింది. రెండు రాష్ట్రాల మధ్య నదీజలాల కేటాయింపులు తేలకపోవడాన్ని దీనికి కారణంగా చూపింది తెలంగాణ సర్కార్. నోటిఫై చేసిన ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించడం వల్ల తలెత్తే సమస్యలు ఏమిటి? వాటి పర్యవసానాలు ఎలా ఉంటాయి? అనేది కూడా చర్చనీయాంశమే. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సంబంధిత నిబంధనల్లో ప్రాజెక్టుల పూర్తి జాబితా లేకపోవడం, కొత్త ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి కఠినమైన నియమ, నిబంధనలు చేర్చకపోవడం, ప్రస్తుతం కొనసాగుతున్న ప్రాజెక్టులపై సందిగ్ధం నెలకొనడం ఈ సమస్యలన్నిటికీ మూలకారణం. చేపట్టాల్సిన చర్యల క్రమాన్ని, ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటివాటాల పంపిణీని చట్టం నిర్లక్ష్యం చేసింది. పైగా బోర్డులకు ప్రతిపాదించిన వ్యవస్థాపరమైన ఏర్పాట్లు నిర్వహించాల్సిన కార్యభారంతో పోలిస్తే అరకొరగా ఉన్నాయి.2014లో బిల్లును రూపొందిస్తున్న సమయంలో ఎదుర్కొన్న అనేక పరిమితుల దృష్ట్యా ఇలాంటి లోటుపాట్లు అనివార్యమే. అయితే సంబంధింత భాగస్వాములందరితో సంప్రదింపులు జరిపి, వివాదాస్పద అంశాలపై దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం ఆందోళన కలిగిస్తున్నది. నిరంతర కృషి ఫలితంగా జరిగిన రెండు అపెక్స్ కమిటీ సమావేశాలతో కొంత పురోగతి సాధ్యమైనప్పటికీ మౌలిక అంశాలు అపరిష్కృతంగానే ఉండిపోయాయి.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య నీటి పంపిణీపై నిరంతర, నిర్మాణాత్మక చర్చల ద్వారా చట్టం పరిధిలో శాంతియుత పరిష్కారం కనుగొనడం సాధ్యమే. తమతమ రాష్ట్రాల ప్రయోజనాల పరిరక్షణకు వేర్వేరు రాజకీయ పార్టీలు సమైక్య వైఖరి తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. రెండు రాష్ట్రాల పరీవాహక హక్కుల పరిరక్షణకు, నిర్వహణాపరమైన సౌలభ్యాన్ని కొనసాగించడానికి విస్పష్టమైన ఏకాభిప్రాయం, వీలైతే విస్తృతస్థాయిలో దీర్ఘకాలిక ఒప్పందం కుదుర్చుకోవడం చాలా ముఖ్యం. సంబంధిత వాస్తవికాంశాల ప్రాతిపదికన తగిన వైఖరి చేపట్టడం వల్ల సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది. కృష్ణాజలాల పంపిణీపై ఇరు రాష్ట్రాల ప్రయోజనాల పరిరక్షణకు సంబంధిత భాగస్వాముల విజ్ఞత విశాల దృక్పథంతో కూడిన చర్చలకు దారితీయాలి. అందులో నుంచి వెలుగు ఎక్కువ రావాలి, వేడి కాదు.ఏ ఒక్క అంశమూ తీవ్రమైన జలవివాదంగా మారకుండా ఉండాలంటే అన్నిటికన్నా ముందుగా చేయాల్సింది రెండు రాష్ట్రాల వాటా నిర్ణయించడం. దీన్ని ఇంతవరకు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఈ అంశాన్ని ట్రిబ్యునల్‌కు నివేదించడానికి జల్‌శక్తి మంత్రిత్వ శాఖకు దాదాపుగా తొమ్మిదేండ్లు పట్టింది. నిర్ణీత కాలవ్యవధిలో న్యాయ నిర్ణయం చేయాల్సిందిగా ట్రిబ్యునల్‌కు నొక్కిచెప్పాల్సిన తక్షణ అవసరం ఎంతైనా ఉన్నది.సాధారణ, మిగులు, లోటు సంవత్సరాలకు తగిన రీతిలో కేటాయింపులు జరపాలి. పరీవాహక రాష్ట్రాలు తమకు కేటాయించిన మేరకు వాటాలు వినియోగించుకునేలా చూసేందుకు తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. నీటి లభ్యత అంచనాలు, ఇతర అంశాల ఆధారంగా అడ్‌హాక్ కేటాయింపులు జరపడమనేది తాత్కాలిక ఏర్పాటుగానే ఉండాలి. నదీ యాజమాన్య బోర్డుల గత పది సంవత్సరాల పనితీరు గరిష్ఠ పరిష్కారం దిశగా అడుగులు వేసేలా భాగస్వామ్య రాష్ట్రాలకు విశ్వాసం కలిగించలేకపోయింది. ఒక్కమాటలో చెప్పాలంటే రాష్ట్రంలో అంతర్గతంగానూ, రాష్ట్రాల మధ్యన నీటిపంపిణీపై, అంతర్రాష్ట్ర ప్రాజెక్టుల నిర్వహణపై చిత్తశుద్ధితో కూడిన సంప్రదింపులు జరగాలి.

# సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో అంబరాన్నంటిన సంబురాలు

**తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించడంలో ఎల్లప్పుడూ ముందుండే సింగపూర్ తెలుగు సమాజం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సింగపూర్‌లోని పీజీపీ హాల్‌లో సంప్రదాయబద్ధంగా, తెలుగు లోగిళ్లలో ఉండే పూర్తి పండుగ వాతావరణంలో ఫిబ్రవరి 3వ తేదీ శనివారం నాడు ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఆగ్నేయాసిలో ప్రప్రథమంగా సింగపూర్ కాలమానంలో గుణించిన తెలుగు క్యాలెండర్ ఉండాలనే ఆలోచనతో సింగపూర్ తెలుగు సమాజం.. దీనికి కార్యరూపం తీసుకొచ్చింది. వరుసగా ఏడోసారి తెలుగు క్యాలెండర్‌ను సంక్రాంతి వేడుకల్లో ఆవిష్కరించారు. వీటిని అందరికీ ఉచితంగా ఇవ్వటంతో పాటు ఆండ్రాయిడ్ మరియు ఐవోఎస్‌లో యాప్ ద్వారా అందరికీ అందుబాటులో ఉంచారు.**

సంపూర్ణ సంక్రాంతి శోభతో తీర్చిదిద్దిన ప్రాంగణంలో హరిదాసు కీర్తనలు, యువతులతో గొబ్బెమ్మ పాటలు, సంప్రదాయ ఆటలు, భోగి పండ్ల వేడుక వంటి తెలుగింటి కార్యక్రమాలతో సింగపూర్‌లోని తెలుగు వారు చాలా సాంప్రదాయబద్దం గా జరుపుకున్నారు. మగువలకు రంగవల్లులు, వంటల పోటీలు నిర్వహించి విజేతలకు ఆకర్షణీయమైన బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాటలు, నృత్య ప్రదర్శనలు, నాటికలు మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విభిన్న కార్యక్రమాల ప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. సుమారు 35 మంది బాలబాలికలు రామాయణాన్ని చక్కగా ప్రదర్శించి ఆహుతుల మన్ననలను పొందారు. సింగపూర్ తెలుగు మనబడి పిల్లలచే నిర్వహించిన ఈ ప్రదర్శన ప్రత్యేక ఆదరణ పొందింది. సమాజ కార్యవర్గం మరియు కొన్ని స్థానిక రెస్టారెంట్స్ ల సహకారంతో ఏర్పాటు చేసిన మన అచ్చ తెలుగు పిండివంటలు, 34 రకాల నోరూరించే వంటకాలతో కూడిన భోజనం స్థానిక తెలుగు వారిని విశేషంగా ఆకట్టుకుంది.తెలుగు సంక్రాంతి వాతావరణంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన వారందరికీ అధ్యక్షులు బొమ్మారెడ్డి శ్రీనివాసులరెడ్డి పేరు పేరునా సంక్రాంతి శుభాకాంక్షలు, ధన్యవాదాలు తెలిపారు. తమ కార్యవర్గం గత సంవత్సర కాలంగా నిర్వహించిన కార్యక్రమాలను వివరించడంతో పాటు అందరూ మరింత సహాయ సహకారాలను అందించాలని, 50వ ఆవిర్భావ దినోత్సవం లోపు సమాజ భవన స్వప్నాన్ని సాకారం చేసే దిశగా తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి సుమారు 700 తెలుగు వారు హాజరయ్యారని.. ఫేస్‌బుక్ లైవ్ ద్వారా 5,000 మంది వీక్షించినట్లు నిర్వాహకురాలు సుప్రియా కొత్త తెలిపారు. భోగి రోజున సుమారు 1,000 మందికి రేగి పండ్లను అందించామని , అలానే అయోధ్య బాల రాముని ప్రతిష్టాపన సందర్భంగా అక్కడనుంచి ప్రత్యేకంగా తెప్పించిన దివ్యాక్షతలను సుమారు 1,000 మందికి పంచామన్నారు. కార్యక్రమానికి హాజరైన వారికి, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న అందరికీ, స్వచ్ఛంద సేవకులకు, కార్యక్రమానికి సహకరించిన స్పాన్సర్లకు కార్యవర్గం తరుపున గౌరవ కార్యదర్శి అనిల్ పోలిశెట్టి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు.



# కేంద్ర పెత్తనం వద్దు ..
# సీపీఐ జిల్లా కార్యదర్శి సత్యం





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

కృష్ణా నదిజలాల్లో తెలంగాణ వాటా తేల్చకుండా కేంద్ర ప్రభుత్వం, కెఆర్ఎంబి కృష్ణానదిపై ప్రాజెక్టులను పెత్తనం తీసుకోవడాన్ని ఉపసంహరించుకోవాలని సిపిఐ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు శనివారం సిపిఐ దామరచర్ల మండల జనరల్ బాడీ సమావేశం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగినది ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ తెలంగాణ విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించకుండా కృష్ణా నదిలో తెలంగాణ వాటా తేల్చకుండా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా పోరాడాలని బిఆర్ఎస్ బిజెపితో మెతక వైఖరి అవలంబించి అధికారం పోయిన తర్వాత ఇవాళ కృష్ణా నది జలాల ప్రాజెక్టలపై బహిరంగ సభ పెట్టడం ప్రజలను తప్పుదారి పట్టించదానికినన్నారు. నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్బీసీ, డిండి ఎత్తిపోతల పథకం, బ్రాహ్మణ వెల్మల ప్రాజెక్టుని పూర్తి చేయడంలో పూర్తిగా విఫలమైనదన్నారు. పెండింగ్ ప్రాజెక్ట్ పూర్తి చేయని కెసిఆర్ ఇవాళ ఏ రకంగా నల్లగొండలో బహిరంగ సభ పెట్టే హక్కు ఉన్నదా అని ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా ఎస్ఎల్బీసీ టన్నల్ కిలోమీటర్ కూడా తొవ్వలేదు దశాబ్దాల తరబడి కరువు దుర్భిక్ష పరిస్థితులతో ఉన్న నల్గొండ జిల్లా ప్రాజెక్టు పూర్తి చేయకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబించిన బిఆర్ఎస్ నిజస్వరూపం ప్రజలకు అర్థమైందన్నారు.సాగర్ ఆయకట్టు రైతులను ఆదుకోవాలని ఎడమ కాలువ ద్వారా నీరు ఇచ్చి పంట పొలాలను కాపాడాలన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలను, 6 గారెంటీలను అమలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎడమ కాల్వ నీరు లేక బోరు బావులు కింద నష్టపోయిన రైతులని క్షేత్రస్థాయిలో అధికారులు గుర్తించి ప్రభుత్వం నష్ట పరిహారం ఇచ్చే విధంగా చేయాలన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శులు ధీరావత్ లింగా నాయక్ ఎండి.సయిద్, జిల్లా యాదగిరి, దామచర్ల మండల సహాయ కార్యదర్శులు శాంతా, కోటయ్య, మహిళా సమాఖ్య నాయకులు దుర్గమ్మ, షమీం, వలపర్ల ఎంకన్న, పుట్టల రాములు పాల్గొన్నారు.

# మురుగు కాల్వల పనుల పరిశీలన



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణ ప్రధాన సాగర్ రోడ్డుకిరు వైపుల భారీ మురుగు కాల్వ నిర్మాణ పనులను మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ శనివారం పరిశీలించారు. కాల్వ నిర్మానానికి జెసిబి తవ్వే సమయంలో రక్షిత మంచి నీటి పథకం, మిషన్ భగీరథ పైప్ లైన్లు దెబ్బ తినకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. దుకాణదారులకు ఇబ్బంది కలగకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు. ఆయన వెంట కమీషనర్ పూర్ణచందర్ రావు, మునిసిపల్ ఇంజనీర్ సాయిలక్ష్మి, టీపిఒ సోమయ్య, అసిస్టెంట్ ఇంజనీర్ ఆసంబాబాలున్నారు.


# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

## రంగంపేట పీఠాధిపతి మాధవనంద సరస్వతి

**అందోలు, అక్షిత ప్రతినిధి:**



ప్రస్తుత పోటీ ప్రపంచంలో దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని రంగంపేట పీఠాధిపతి మాధవనంద సరస్వతి అన్నారు. శనివారం అందోలు మండలంలోని కన్సాన్ పల్లి గ్రామంలో కరుణం సురేష్ రావు దంపతులు చేతులమీదుగా పాద పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవనంద సరస్వతి మాట్లాడుతూ మానవజన్మను ఆధ్యాత్మిక చింతనతో సార్ధకత చేసుకోవాలని మానవునిలో ఆధ్యాత్మిక విలువలు లోపించడం వల్లనే మానవత్వపు విలువలు రోజురోజుకూ నశించి పోతున్నాయని ఆధ్యాత్మిక, తాత్త్విక జ్ఞానాన్ని తెలుసుకోక పోవడం వలన మానవుడు ద్వేషం, అసూయ, పగ, ప్రతీకారం, వంటి చెడుగుణాలకు లోబడి ప్రపంచ వినా శానానికి పూనుకుంటున్నాడన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రతివ్యక్తీ ఆధ్యాత్మిక, తాత్త్విక జ్ఞానాన్ని పెంపొందించు కోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. కంప్యూటర్ యుగంలో మనషులు అన్ని మరచిపోతున్నారని కనీసం దైవ చింతన కోసం సయమం కేటాయించలేక పోతున్నారని, ఆ ధోరణి మారాలని కోరారు. ఎన్ని ఒత్తిళ్లు ఉన్న ఆధ్యాత్మిక చింతనతోనే ఉపశమనం లభిస్తుందనే విషయాన్ని మరువరాదని తెలిపారు. మొదటగా భక్తుల చేత శ్రీ మాత్రే నమః అనే నామస్మరణ మంత్రాన్ని 4వేల సార్లు పటింప చేశారు. స్వామివారిని దర్శించుకునేందుకు గ్రామానికి చెందిన భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలను స్వామి చేతుల మీదుగా అందజేశారు.అనంతరం ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసిన ఎస్ఐ

**చేర్యాల,ఫిబ్రవరి 10 అక్షిత ప్రతినిధి:**



చేర్యాల పట్టణానికి చెందిన నేతి నారాయణ పై ఈ నెల 8న జరిగిన సంఘటనల్లో అతని ఇంటి నుండి రోడ్డుపైకి లాక్కొచ్చిన నిందితులలోని ముగ్గురు నిందితులను, శనివారం అరెస్టు చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు చేర్యాల ఎస్ ఐ దామోదర్ తెలిపారు.

# ఖమ్మంలో టీజీవో సభ్యత్వ నమోదు ప్రారంభం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**




తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మురంగా ప్రారంభమైంది.నిన్న సాయంత్రం ఐదు గంటలకు ఖమ్మం జిల్లా టిజిఓ భవన్లో వివిధ శాఖల నుండి వచ్చిన గెజిటెడ్ అధికారులకు టీజీవో సభ్యత్వాన్ని టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ట్రెజరర్ శేషు ప్రసాద్ చేతులమీదుగా అందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేటెడ్ అధ్యక్షులు జి రమేష్ వాసిరెడ్డి శ్రీనివాస్ నయీమ్ పాషా కుతుంభాక శ్రీనివాసరావు శాస్త్రి నాగేశ్వరరావు సతీష్ రెడ్డి గంట భాస్కర్ రమణ వెంకటేశ్వర్లు శ్రీనివాస్ నవీన్ గణేష్ శంకర్ విజయలక్ష్మి శారద మంజుల లలితమ్మ సుధారాణి ఉషాశ్రీ కృష్ణవేణి రాజారత్నం ఫణికుమార్ సిటిఓ భాస్కర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో నాయకులు కొణిదెల శ్రీనివాసరావు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# వార్డు కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు రెండు లక్షల రూపాయల సొంత ఖర్చులతో ఆర్చి నిర్మాణం అభినందనీయం





**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలోని 30 వ వార్డులో వార్డు ప్రజల మేరకు వార్డు కౌన్సిలర్ పెండం వెంకటేశ్వర్లు సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధిలో భాగంగా నూతన ఆర్చిని తన సొంత ఖర్చులు రెండు లక్షల రూపాయలతో ఏర్పాటు చేశారు నూతనంగా నిర్మించిన ఆర్చిని కోదాడ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు శనివారం పాల్గొని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని విధాలుగా పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఆర్చి నిర్మాణం ఏర్పాటుచేసిన వెంకటేశ్వర్లు ను శాలువా బొకేలతో సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మదార్, స్వామి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలే: డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

## విద్యార్థినిలు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా,ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి

## భువనగిరి ఎస్సీ బాలికల వసతి గృహం పరిశీలన




**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

సంక్షేమ హాస్టల్లలో విద్యార్థుల ఆత్మహత్యలన్నీ ప్రభుత్వ హత్యలేనని, ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.భువనగిరి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో గతవారం ఆత్మహత్యకు పాల్పడ్డ 10వ తరగతి విద్యార్థినిలు భవ్య, వైష్ణవి మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఆత్మహత్యకు కారణమైన బాధ్యులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించకపోవడం విచారకరమన్నారు.అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థినిల ఆత్మహత్యలపై అధికార,ప్రతిపక్ష నాయకులు చర్చించకపోవడం దురదృష్టకరమన్నారు.విద్యార్థినిల ఆత్మహత్యలపై తక్షణమే ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలన్నారు. మరణించిన విద్యార్థుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.విద్యార్థినుల ఆత్మహత్యలపై ఆరోపణలు ఎదుర్కొంటున్న హాస్టల్ వార్డెన్ శైలజ, ఆటోడ్రైవర్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలతోపాటు జనరల్,బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లో చదివే విద్యార్థుల కోసం సైకాలజిస్ట్ లను నియమించాలన్నారు.విద్యార్థుల ఆత్మహత్యలపై ఈ నెల 12 న హైదరాబాద్ లో సంక్షేమ భవన్ ముందు ధర్నా చేపడుతున్నట్లు ప్రకటించారు.ప్రభుత్వం స్పందించకపోతే భావసారుప్యత ఉన్న అన్ని పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులతో కలిసివిద్యార్థుల ఆత్మహత్యలకు నిరసనగా ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు రాజు, జిల్లా ఇంఛార్జి ఉప్పల జహంగీర్ జిల్లా అధ్యక్షులు కనకుంట్ల పాండు, నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని నాయకులు కొమ్ము సరిత, సంతోష తదితరులు పాల్గొన్నారు. ....


# పల్లెల్లో ముమ్మరంగా పరిశుద్ధ పనులు

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**




గ్రామంలో పరిశుద్ధ పనులపై పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది శ్రద్ధపెట్టి గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రత్యేక అధికారి విజయ్ కుమార్ ఆదేశించారు. కొడంగల్ నియోజకవర్గం లోని పరిధిలోని రుద్రార గ్రామంలో అధికారులు పరిశుద్ధ పనులను చేయించారు. మరుగు కాల్వలో పేరుకుపోయిన చెత్త తొలగించే పనులు చేపట్టారు. అనంతరం ప్రత్యేక అధికారిని గ్రామస్తులు సల్మానించారు

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



జాన్వీ కపూర్ అందాల జాతర..



# మేకప్ లేకుండా నటించాను

మణిరత్నం దర్శకత్వంలో షారుఖ్‌ఖాన్, ప్రీతిజింతా జంటగా నటించిన 'దిల్‌సే' క్లాసిక్ చిత్రాల్లో ఒకటిగా నిలిచిపోయింది. ఈ సినిమా ద్వారానే ప్రీతిజింతా బాలీవుడ్‌లో అరంగేట్రం చేసింది. తన తాజా ఎక్స్ (ట్విట్టర్) పోస్ట్‌లో ఈ సినిమా తాలూకు జ్ఞాపకాల్ని నెమరేసుకుంది ప్రీతి జింతా. ఓ సన్నివేశంలో మేకప్ లేకుండా నటించానని, దర్శకుడు మణిరత్నం పొయెటిక్ విజన్‌కు ఆ సీన్ ఓ ఉదాహరణగా నిలిచిందని చెప్పింది. ఈ సందర్భంగా అలనాటి ఫోటోను షేర్ చేసింది. "దిల్‌సే' తొలి రోజు షూటింగ్ సందర్భంగా తీయించుకున్న ఫొటో ఇది. ఆ రోజు సీన్ కోసం సిద్ధమయ్యే సమయంలో మణిరత్నంగారు నన్ను పిలిచి ముఖం కడుక్కొని రమ్మన్నారు. 'అలా అయితే మేకప్ మొత్తం పోతుంది కదా సర్' అని కాస్త భయంగానే చెప్పాను. 'ఏం ఫర్వాలేదు.. ఈ సీన్‌లో మేకప్ లేకుండానే కనిపించాలి' అని మణిరత్నం సర్ అన్నారు. అసలు అక్కడ ఏం జరుగుతుందో నాకు అర్థం కాలేదు. ఆ సీన్‌ను తెరపై చూసుకుంటే మణిరత్నంగారి క్రియేటివ్ విజన్ అర్థమైంది' అంటూ అప్పటి సంఘటనను గుర్తుచేసుకుంది ప్రీతిజింతా. ప్రస్తుతం ఆమె ఇద్దరు పిల్లలతో పాటు లాస్‌ఏంజిల్స్‌లో స్థిరపడింది. సన్నీ డియోల్ 'లాహెూర్ 1947' చిత్రం ద్వారా ఆమె బాలీవుడ్‌లో పునరాగమనం చేస్తుందనే వార్తలొస్తున్నాయి.

# చరిత్రపురుషుడిగా చరణ్?

రామ్‌చరణ్ ప్రస్తుతం 'గేమ్‌ఛేంజర్' పూర్తిచేసే పనిలోఉన్నారు. ఈ ఏడాది దసరాను టార్గెట్‌గా తీసుకొని చకచకా చిత్రీకరణ జరుపుకుంటున్నదీ సినిమా. ఈ చిత్రం తర్వాత 'ఉప్పెన'ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రామ్‌చరణ్ నటించనున్న విషయం తెలిసిందే. 'ఆర్‌సీ16' వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం రూపొందనుంది. ఇదిలావుంటే.. అప్పుడు 'ఆర్‌సీ17'కు సంబంధించిన న్యూస్ కూడా మీడియాలో తెగ హల్‌చల్ చేస్తుండటం విశేషం. సంజయ్‌లీలా బన్సాలీ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయనున్నారట. నిజానికి అల్లు అర్జున్ హీరోగా సినిమా చేసేందుకు సంజయ్ గతంలో ప్రయత్నించారు. అయితే అది కార్యరూపం దాల్చలేదు. తాజా సమాచారం మేరకు రామ్‌చరణ్‌తో ఆయన సినిమా సెట్ అయినట్టు వినికిడి. చరణ్ రెండుమూడుసార్లు ఈ మధ్య ముంబయి వెళ్లివచ్చారు. కారణం ఈ సినిమానే అనే టాక్ బలంగానే వినిపిస్తుంది. సంజయ్ హిస్టారికల్స్ తీయడంలో దిట్ట. ఆయన నిర్దేశకత్వంలో వచ్చిన బాజీరావ్ మస్తానీ, పద్మావత్ చిత్రాలు ఘనవిజయాలను నమోదు చేసుకున్నాయి. చరణ్‌తో చేబోతున్న సినిమా కూడా హిస్టారికల్ మూవీనే అని తెలిసింది. శ్రావస్తి సామ్రాజ్యానికి చెందిన ఓ చక్రవర్తి, తన కొద్దిమంది సైన్యంతో ఘూజీ సలార్ మసూద్‌ని ఓడించి మట్టికరిపించిన వీరోచిత గాథ ఆధారంగా ఈ సినిమా రూపొందించనున్నట్టు సమాచారం. బుచ్చిబాబు సినిమా తర్వాత, వెంటనే రామ్‌చరణ్ చేయనున్న సినిమా ఇదే అని వినికిడి. అంటే త్వరలో రామ్‌చరణ్‌ని చరిత్రపురుషునిగా చూడబోతున్నాం అన్నమాట.



# తమిళంలో వరుస అవకాశాలు

'సీతారామం' చిత్రం కథానాయిక మృణాల్ ఠాకూర్ కెరీర్‌కు గొప్ప మలుపునిచ్చింది. గత ఏడాది విడుదలైన 'నాన్న' చిత్రంలో కూడా అభినయ ప్రధాన పాత్రలో ఆకట్టుకుందీ భామ. ప్రస్తుతం ఆమె విజయ్ దేవరకొండ సరసన 'ఫ్యామిలీ స్టార్' చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. తెలుగులో ఈ అమ్మడు నటించిన చిత్రాలు మంచి విజయాలు సాధించడంతో అభిమానులు అదృష్టనాయిక అంటూ అభివర్ణిస్తున్నారు. ఈ నేపథ్యంలో మృణాల్ ఠాకూర్‌కు తమిళం నుంచి కూడా భారీ అవకాశాలొస్తున్నాయి. ఇప్పటికే శివకార్తికేయన్, శింబు చిత్రాల్లో నాయికగా అవకాశాల్ని దక్కించుకున్న ఈ భామ అగ్ర హీరో అజిత్ సరసన కథానాయికగా నటించబోతున్నట్లు తెలిసింది.

# గోపీచంద్ 'భీమా' నుంచి ఫస్ట్ సింగిల్ 'ఏదో ఏదో మాయ' రిలీజ్

టాలీవుడ్ నటుడు గోపీచంద్ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'భీమా'. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రానున్న ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఏ హర్ష దర్శకత్వం వహిస్తుండగా.. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ సినిమా మహా శివరాత్రి కానుకగా మార్చి 08న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీకి ఇంకా నెల రోజులు సమయం ఉండటంతో ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రబృందం. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు టీజర్ విడుదల చేయగా.. సాలిడ్ రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు.






# భద్రాద్రి జిల్లా కలెక్టర్ ప్రియాంక అలాని కలిసిన సఖి జాతీయ మహిళా మండలి

## –నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ

భద్రాద్రి/అక్షిత బ్యూరో :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో మార్చి 1న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం నకు ముఖ్యఅతిథిగా హాజరు కావాల్సిందిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా ని సఖి జాతీయ మహిళా



మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ కలిసి ఆహ్వానించారు.సఖి జాతీయ మహిళా మండలి చేస్తున్న సేవలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో సఖీ జాతీయ మహిళా మండలి నేషనల్ జనరల్ సెక్రటరీ రాగం కుసుమ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్యా పద్మావతి నేషనల్ కో కన్వీనర్ కొలిపాక నాగమణి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాలోతు సువర్ణ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కూటాల దుర్గ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నాగబత్తుల మంగాదేవి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పూజారి జ్యోతి జిల్లా జాయింట్ సెక్రటరీ పిల్లి సంధ్యా రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలి

## విద్యార్థులకి మోమెంటో, పరీక్ష ప్యాడ్ మరియు పెన్నుల పంపిణీ

### కూనూరు సాయి కుమార్ గౌడ్








నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలంలోని బోగారం గ్రామంలోని ప్రాథమికొన్నత పాఠశాల లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ హాజరైనారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవ వేడుకలు చూసి ఆనందం వేసిందని, విద్యార్ధులు రకరకాల హోదాలలో ఈ రోజు వ్యవహరించడం సంతోషకరమైన విషయం అన్నారు. విద్యార్థులు చిన్న వయస్సులోనే అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్, పెన్నులు, ఉత్తమ విద్యార్థులకి మోమెంటో లు అందజేశారు. స్వపరిపాలన వేడుకల్లో కలెక్టర్ గా లింగాస్వామి, జిల్లా విద్యాధికారి గా సాత్విక, ఎంపిడిఓ గా మణి, మండల విద్యాధికారి గా శశీధర్, సర్పంచ్ గా శ్రీ మౌని, హెడ్ మాస్టర్ గా జగన్, పిఈటి గా విఘ్నేష్, చైర్మన్ , క్లాస్ టిచర్ లు గా మల్లిఖార్జున్,సంతోష, అనూష, సాహితీ, తేజశ్రీ, తరుణ్, పిఏ గా వరుణ్, ఆఫీస్ సబార్డినెట్ గా రామ్ చరణ్ లు, ఉన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎం.విఘ్నేశ్వర రాణి, వై.శ్రీలత, కె.శేకరయ్య, పి. శ్రీవాణి, విద్యా కమిటీ చైర్మన్ కదారి పాపయ్య, గ్రామ యువకులు ఎస్కే. మోహిన్, జల్లా శ్రీనివాస్, జరుపటి రాంబాబు, కూనూరు బక్కులు, మోహన్ రెడ్డి, బిఎన్ యాదవ్, బైకానీ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# సిటీ న్యూరో కేర్, మెడికేర్ హాస్పిటల్ మియాపూర్ లో ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యుల సంఘం క్యాలండర్ అవిష్కరణ

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

సిటీ న్యూరో కేర్ మెడికేర్ హాస్పిటల్ మియాపూర్ లో ఆర్.ఎం. పి, పి. ఎం పి వైద్యుల సంఘం క్యాలండర్ ను శనివారంనాడు న్యూరో పిజీషియన్ డాక్టర్ సాయి దీపక్, న్యూరో సర్జన్ డాక్టర్ అనిల్ చేతుల మీదుగా న్యూరో సిటీ కేర్ సి ఈ ఓ దినేష్ గౌడ్ లు కలిసి నూతన సంవత్సర క్యాలండర్ ను ఆర్.ఎం.పి, పి.ఎం.పి రాష్ట్ర అధ్యక్షులు కన్న శ్రీనివాస్ అధ్వర్యంలో అవిష్కరించారు. సభాధ్యక్షులు డాక్టర్ఏ . రమేశ్ తొలుత వేదిక పైకి ముఖ్య అతిధులను ఆహ్వానించి ఆనంతరం అర్.ఎం. పి , పి.ఎం.పి వైద్యులు ఎదుర్కుంటున్న సమస్యలపై వివరిస్తూ వాటి పరిష్కారంలో సంఘం సభ్యులు, అధ్యక్ష, ఉపాధ్యక్షులు కమిటీ విభాగం వారు చేస్తున్న కృషి నీ వివరిస్తూ రాబోయే రోజుల్లో యువ డాక్టర్లు సంఘటితమై పని చేయాలన్నారు. సిటీ న్యూరో కేర్ మెడికేర్ హాస్పిటల్ డాక్టర్ లు మాట్లాడుతూ మా హాస్పిటల్ లో వైద్య సేవలు మానవతా విలువలతో కలిగి రోగులకి అందుబాటులో ఉండే విధంగా ఛార్జ్ చేయడం జరుగుతుందని ఆర్ ఎం పి, పి ఎంపి డాక్టర్ల సూచనల తో సహాకారం కూడ మా హాస్పిటల్ కి ఉండాలని ఈ సందర్భంగా వారు అన్నారు. రాష్ట్ర అర్. ఎం. పి,




పి ఎం.పి వైద్యుల సంఘం అధ్యక్షుడు కన్న శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం లో ఆర్ ఎం పి, పి ఎం. పి వైద్యుల సేవలను బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వం మాటల వరికే తప్పా చేతల్లో చేసింది ఏమీ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో కీ వచ్చిన తరువాత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి మన సమస్యల ను వైద్య , అరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అధ్వర్యంలో ఒక సభ ను ఏర్పాటు చేసి మన సమస్యలను పరిష్కరించుకోవాలి దాని కోసం కోసం పని చేసే వారికోసం శిక్షణా శిబిరం ఏర్పాటు చేసి యువ డాక్టరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్య క్రమంలో లో అర్.ఎం.పి, పి. ఎం.పి వైద్యులు మదన చారి, మనోహర్, వెంకన్న, దత్తు, హరికృష్ణ, సోమ లక్ష్మీ, భారతీ, పద్మ, శేఖర్, బిచ్చన్న, ఎం.ఎస్. గౌడ తది తరులు పాల్గొన్నారు.

# నారాయణపూర్ గ్రామంలో కాంగ్రెస్ అధ్యక్షుని ఏకగ్రీవ ఎన్నిక...



జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని నారాయణపూర్ గ్రామంలో కాంగ్రెస్ సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్ష ఎన్నిక నిర్వహించారు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా పరిదే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బండ్ల ఉప చారీ, జంగిటి సుధాకర్, కొండరాజు పరుశరాములు, మాసాపేట అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా,కొంచి పరుశరాములు, కార్యదర్శులుగా పరిధి శ్రీకాంత్, ఇండ్ల రాములు, కోశాధికారిగా, పుచ్చుల కనకయ్య, కార్యవర్గ సభ్యులు బంటు మల్లయ్య, స్వామి మల్లయ్య, పొన్నబోయిన బిక్షపతి, మాసాపేట వేణుగోపాల్ రెడ్డి, గొల్ల గాలయ్య, గడ్డమీది నరసింహులు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా, బంటు కర్ణాకర్, ఉపాధ్యక్షునిగా నీలం కర్ణాకర్ రెడ్డి, గ్రామ మహిళ అధ్యక్షురాలుగా, పొన్నబోయిన అరుణ, ఉపాధ్యక్షురాలుగా జంగా లక్ష్మి గా ఎన్నుకోబడ్డారు, అనంతరం వారు మాట్లాడుతూ మా ఎన్నికల సహకరించిన మండల కమిటీకి గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు అహర్నిశలు కృషి చేస్తామని రాబోయే ఎంపీ ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ తీసుకొచ్చే విధంగా కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ నాయకులు నిడిగొండ శ్రీనివాస్ అల్వాల ఎల్లయ్య, జంగిటి నరేష్, వంచ వెంకట్ రెడ్డి, బాలకిషన్ గౌడ్, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, నూకల బాల్రెడ్డి, బండ క్రింది,హరిబాబు గౌడ్, జంగిలి స్వామి,యూత్ నాయకులు హరీష్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి....

## బచ్చన్నపేట మండల సమన్వయ కమిటీ సభ్యులు....





జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ఇటికలపల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా,మ్యకకిష్టయ్య ఉపాధ్యక్షునిగా దూదిపాల రాజురెడ్డి, ఎండి మౌలానా, ప్రధాన కార్యదర్శిగా జేరిపోతుల రాజు, యూత్ అధ్యక్షునిగా బొట్టు అనిల్ కుమార్, ఉపాధ్యక్షుడిగా భైరగొని వెంకటేష్, అరుకాల రక్షన్, మరియు నక్కవానిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడిగా, బోడ మల్ల ఐలయ్య, ఉపాధ్యక్షునిగా గోదల బాబు, బొట్టు సత్తయ్య, ప్రధాన కార్యదర్శిగా కోయడ శ్రీనివాస్, కార్యదర్శిగా గోదాముల పరశురాములు, తదితలను ఎన్నుకోబడ్డారు అనంతరం ఎన్నుకోబడ్డ సభ్యులు మాట్లాడుతూ, మండల సభ్యులకు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ యొక్క పదవితో మరింత బాధ్యత పెరిగిందని కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో నిడిగొండ శ్రీనివాస్, అల్వాల ఎల్లయ్య, వంచ వెంకటరెడ్డి, ఆరు గుండ పరశురాములు,చెరుకూరి శ్రీనివాస్, జంగిటి నరేష్, గాలి కృష్ణ, ఈదులకంటి,వెంకటరెడ్డి, నూకల బాల్రెడ్డి, జిల్లెల్ల దయాకర్ రెడ్డి, హరిబాబు గౌడ్, పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక 2024 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ.






శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

శనివారం రోజున బి.సి ఐక్య వేదిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు భేరీ రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కాసిం గుల్ మోర్ పార్క్ అధ్యక్షులు క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. మరో అతిథి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తెల్ల హరికృష్ణ పాల్గొని తన సందేశంలో తెలంగాణ మొత్తం రాష్ట్రంలో బీసీ ఐక్యవేదిక జేఏసీ విస్తరించి ఐకమత్యం ద్వారా ఒకే గొడుగు కిందికి తీసుకొని రావాలని కోరారు. కస్తూరి గోపాలకృష్ణ జాతీయ అధ్యక్షులు జిల్లాల వ్యాప్తంగా కమిటీలు వేసి మనం బీసీల కొరకు పని చేద్దామని తెలిపారు బీసీ వికాస సమితి అధ్యక్షులు నర్సింగరావు తన అభిప్రాయాలను వెలిబుచ్చుతూ బీసీ లందరూ వార్డ్ మెంబర్, సర్పంచి నుండి ఎమ్మెల్యే, ఎంపీ అన్నింటికి పోటీ చేయాలని కోరారు ముఖ్యంగా జనరల్ ఎలక్షన్స్ లో పాల్గొని బీసీలు పోటీ చేయాలి ఎంపీ ఎలక్షన్ లో పోటీ చేయాలని జరిగింది బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న తమ సందేశంలో ఐకమత్యమే మహాబలం రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం బీసీ లందరూ తప్పక పోటీ చేసి రాజ్యాధికారం వైపు దూసుకుపోవాలని కోరారు. సాధ్యం కావాలంటే రథయాత్ర చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా బీసీలను ఏకత్రాకి పైకి తీసుకొని వచ్చి అధికారుల లక్ష్యంతో అందరూ పని చేస్తే సాధించటం సాధ్యమే అని తెలిపారు. ప్రొఫెసర్ కాసిం మాట్లాడుతూ తన వంతు సహాయంగా మీ వెంట ఉండి పనిచేస్తానని తెలపడం జరిగింది. ఆఖరుగా తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక జేఏసీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. జనగణన కులగనన చేస్తానని వాగ్దానం చేయడం కూడా జరిగింది కుల గణన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాబోయే ఎంపీ ఎలక్షన్లో అన్ని పార్టీలు బీసీలకు 30 నుండి 50% వరకు సీట్లు కేటాయించాలని కోరడం జరిగింది. ఎంపీ ఎలక్షన్ల తర్వాత బీసీ రథయాత్ర చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా బీసీలను కలిసి అన్ని కుల సంఘాలను కలుపుకొని జేఏసీ ద్వారా రాజ్యాధికారం వైపు తీసుకెళ్లటానికి ప్రయత్నం చేస్తామని. అగ్రవర్ణాలు మనకు అధికారం అప్పగించరు మనమే ఏకమై మన ఓటు మనకు నినాదంతో రాజ్యాధికారం సాధిద్దామని బీసీ సంఘాలకు పిలుపునిచ్చారు. బీసీ జేఏసీ తో పాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అందరు కలుపుకొని రాజ్యాధికారం వైపు దూసుకెళ్తామని భేరీ రామచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. క్యాలెండర్ ఆవిష్కరణ సభలో ప్రొఫెసర్ కాసిం భేరీ రామచంద్ర యాదవ్, కస్తూరి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# మిర్యాల " కు 9,833 దరఖాస్తులు..తహసీల్దార్ హరిబాబు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

నల్లగొండ, ఖమ్మం, వరంగల్ శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గం ఓటు నమోదు కార్యక్రమంలో జిల్లాలోని వేరే మండలాలను పోల్చుకుంటే మిర్యాలగూడ పట్టణం, మండలంలో 9,833 దరఖాస్తులు వచ్చాయని మిర్యాలగూడ మండల తహసీల్దార్, సహాయ ఓటు నమోదు అధికారి ఎన్. హరిబాబు శనివారం విలేకరులకు తెలిపారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం వాటిలో 388 దరఖాస్థులు సహాయ ఓటు నమోదు అధికారి వద్ద పరిశీలనలో ఉన్నాయని, 8,507 జిల్లా ఓటు నమోదు అధికారి వద్ద ఉన్నాయని ఆయన అన్నారు. మిర్యాలగూడ డివిజన్ లోని



అడవిదేవులపల్లి మండలంలో 427, వేములపల్లి 1,243, తిరుమలగిరి సాగర్ లో 1470, మాడ్గులపల్లిలో 1502, నిడమానూరులో 1913, త్రిపురారంలో 1958, దామరచర్లలో 1993, అనుములలో 2232, పెద్దవూరలో 2130మంది దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మండలం, పట్టణంలో అధికంగా రాగా వెంటనే ఎంక్వయిరీ జరిపి జిల్లా నమోదు అధికారికి సమర్పించామని ఆయన తెలిపారు.

# అడవి పందుల బెడద నుండి ప్రజలను రక్షించండి

## –సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్

చేర్యాల,ఫిబ్రవరి 10 అక్షిత ప్రతినిధి:



అడవి పందుల బెడద నుండి ప్రజలను రక్షించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం చేర్యాల మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అడవి పందులు విచ్చలవిడిగా సంచరిస్తూ గ్రామాల్లో పంటచేనులు ధ్వంసం చేయడంతో పాటు మనుషులపై దాడులకు ఎగబడుతూ విధ్వంసం సృష్టిస్తున్నాయన్నారు. ఇటీవల ఆకునూరు గ్రామ పరిధిలోని కొత్తదొమ్మాట క్రాసింగ్ సమీపాన ఓ జర్నలిస్టు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అడవి పంది అడ్డు తగలడంతో జర్నలిస్ట్ కింద పడిపోయి కాలు విరిగి ఆసుపత్రుల పాలైన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు స్పందించి సంచరిస్తున్న అడవి పందులను పట్టుకుని ప్రజలను రక్షించాలని కోరారు.

# కూకట్ పల్లిలో సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం..

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

కూకట్ పల్లి లోని ఎస్ రాజు నగర్ కాలనీలో నూతనంగా



ఏర్పాటు చేసిన సీఎంఆర్ షాపింగ్ మాల్ లో శనివారం సినీ హీరోయిన్ శ్రీ లీల సందడి చేశారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రావు, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ, కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సినీనటి శ్రీ లీల లు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం మాల్ లో ఉన్న దాదాపు 200 రూపాయల నుంచి 2 లక్షల ఖరీదు చేసే చీరలను ప్రత్యేకంగా పరిశీలించారు. హీరోయిన్ శ్రీ లీల అక్కడ చీరలు వేసుకుని ప్రత్యేకంగా ఫోటోలు కు ఫోజులు ఇచ్చరు.ఈ సందర్భంగా సీఎంఆర్ యాజమాన్యం వారు మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నాణ్యమైన వస్త్రాలు తక్కువ ధరలకే అందించేందుకు ఈ ప్రాంతంలో సైతం సంస్థ బ్రాంచ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# తోటి ఫోటోగ్రాఫర్ కి ఆర్థికసహాయం.



జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో10-02-2024. బచ్చన్నపేట మండలం. కట్కూరు గ్రామ నివాసి తమ్ముడి శ్రీకాంత్ బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయి అనారోగ్యానికి గురైనాడు కాబట్టి చికిత్స నిమిత్తం అతనికి యూనియన్ తరపున 16000 రూపాయలు నగదు అందించడం జరిగినది ఇందులో పాల్గొన్న వారు బచ్చన్నపేట మండలం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు.బచ్చన్నపేట ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,సుత్రామే రమేష్. ప్రధాన కార్యదర్శి నీల కుమారస్వామి. ఆర్గనైజర్ మచ్చ సతీష్ కుమార్, అధ్యక్షులు రాపల్లి శాంతయ్య. మరియు సభ్యులు,రాపెల్లి సదానందం ,రాపెల్లి శివ. కుందారపు దశరథ,గంగరబోయిన నరేష్, నరసింహులు,పవన్ దూడం మహేష్,గొల్లపల్లి సిద్దేశ్వర్,రాపెల్లి ప్రసాద్,తాడిచెట్టు పాల్గొన్నారు,

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 11 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8

## పప్పు ధాన్యాల సాగుతో రైతులకు మేలు



వార్త 8లో



నల్గొండ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనని మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేస్తున్న సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు

# ఉత్పాదకత సంస్థలతో రైతులకు మేలు



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

వ్యవసాయ ఉత్పాదకతలో రైతుల నష్టాలను తగ్గించి ,లాభాలు పొందేందుకు,ఆయా ప్రత్యేక ఉత్పత్తికి సంబంధించి 100 రైతు ఉత్పాదక సంస్థలను తయారు చేస్తామని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తెలిపారు.శనివారం ఆమె కట్టంగూరు మండలం, అయిటి పాముల గ్రామపంచాయతీ పరిధిలోని గంగాదేవి గూడెం శివారులో ఉన్న రైతు ఉత్పత్తిదారుల సంస్థను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అక్కడ నిర్వహిస్తున్న నిమ్మకాయ, కూరగాయల మార్కెటింగ్ ...మిగతా 2లో



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

వార్త 8లో



## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విక్రయిస్తున్న దుకాణాలు సీజ్

వార్త 8లో



## ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల సమగ్ర సర్వే వివరాల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలి...!

వార్త 2లో

# మెట్లు, రేకులు స్వచ్ఛందంగా తొలగించుకోవాలి

**చేర్యాల,ఫిబ్రవరి 10 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మున్సిపల్ పట్టణ రహదారి మీదుగా జనగామ నుండి సిద్దిపేట వైపు నేషనల్ హైవే 365/ బి పట్టణ మధ్య నుండి రహదారి పోవుచున్నది. కావున రోడ్డు సెంటర్ నుండి 50 అడుగుల వరకు వచ్చు రోడ్డు ఎంక్రోజ్ మెంట్స్ అయినందున. పట్టణ పరిధిలోని ఉన్న హైవే రహదారికి ఇరువైపులా ఉన్న ఇంటి యజమానులు,మీ ఇంటికి సంబంధించినవి మెట్లు, రేకులు మరియు బిల్డింగ్ బాల్కనీలు, తది తర వస్తువులను ప్రజలు స్వచ్ఛందంగా తొలగిం చుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర కుమార్ ఆదేశించారు. లేనియెడల నేషనల్ హైవే వారు మరియు మున్సిపల్ సిబ్బంది కలిసి తొలగించబడునని కమిషనర్ తెలిపారు.





## కోదాడలో సప్తగిరి ఫ్లెక్స్ ప్రింటింగ్ ప్రారంభం

వార్త 8లో

## రాష్ట్ర చరిత్రలో ఇటువంటి మోసపూరిత బడ్జెట్ ఎన్నడూ లేదు

వార్త 2లో

మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి



# రాష్ట్ర చరిత్రలో ఇటువంటి మోసపూరిత బడ్జెట్ ఎన్నడూ లేదు

**తిరోగమన బడ్జెట్**

**ఆరుగ్యారెంటీలను అటకెక్కించేలా బడ్జెట్ ఉంది**

**ఇచ్చిన హామీలను నెరవేర్చేచిత్తశుద్ధి లేదని తేలిపోయింది**

**గృహజ్యోతికి కేటాయించిన బడ్జెట్ పావుల శాతం మందికి కూడా సరిపోదు**

**నిరుద్యోగులు ,యువకులు, రైతులు, మహిళలు ,సబ్బండ వర్గాలను ప్రభుత్వం మోసం చేసింది**

**బడ్జెట్లో కేటాయింపులు లేనపుడు హామీలు అమలు కావు**

**బడ్జెట్లో పెట్టకుండా హామీలు అమలు చేస్తామంటే మరో మోసం చేసినట్లే**

**ఆలీబాబా 40 దొంగలులా**

**రేవంత్ బ్యాచ్ వచ్చి పడ్డారు**

**ఓట్ల కోసం వచ్చే ప్రభుత్వ ప్రతినిధులను ప్రజలు నిలదీయండి**

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా తిరుగమన బడ్జెట్ అని 6 గ్యారంటీలను అటకిక్కించే బడ్జెట్ అని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంట జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సూర్యాపేటలో మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని నేటితో తేలిపోయిందన్నారు. ప్రభుత్వానికి ఐదు నుండి 6 నెలల సమయం ఇవ్వాలని మా నేత కేసిఆర్ చెప్పడం జరిగిందన్న జగదీష్ రెడ్డి, రైతులను చెప్పులతో కొట్టండి అనే మాట్లాడే అహంకారాన్ని ప్రశ్నించకుండా ఎలా ఉంటామన్నారు. ఇటువంటి మోసపూరిత బడ్జెట్ ను దేశ చరిత్రలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటివరకు ప్రవేశ పెట్టలేదని విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ గెలుపును బుజస్కందాలపై మోసిన నిరుద్యోగులను, యువకులను ప్రభుత్వం నిండా మోసం చేసిందని దుయ్యబట్టారు. రెండు లక్షల రుణమాఫీ ఒకేసారి చేస్తామన్న ప్రభుత్వం రుణమాఫీ ప్రస్తావనే బడ్జెట్లో తీసుకురాలేదన్నారు. రైతు బందు15000 చేస్తామని, అన్ని పంటలకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీలను వ్యవసాయ పద్దుల లో ఎక్కడ కూడా ఆ ప్రస్తావనే లేదన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం వారి పై ప్రేమ తో పెట్టలేదు వారి పర్సులు కొట్టేయడం కోసమే అని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈరోజు నిజమయ్యాయని ఆరోపించారు. మహిళలకు నెలకు 2500 ఇస్తామన్న ప్రభుత్వం ఎక్కడ బడ్జెట్లో కేటాయింపులు చేయలేదని అన్నారు. ఏ పథకమైన బడ్జెట్లో ప్రవేశపెడితేనే వస్తాయన్న ఆయన ఆటోవాలాలకు ఇస్తామన్న 12000 ప్రస్తావన ఎక్కడా తెలేదన్నారు. ఆటో కార్మికులను అవమానించేకరంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. అన్ని వర్గాలను మోసం చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. దళితులు ,గిరిజన అభివృద్ధిపై ఎక్కడా కూడా కేటాయింపులు లేవన్న ఆయన ఉన్న పథకాలను తీసేసి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. ఆలీబాబా 40 దొంగల్లా రేవంత్ బ్యాచ్ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నరని అన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా అందరికీ 200 యూనిట్ల విద్యుత్ బిల్లు మాఫీ అన్న ప్రభుత్వం, కొత్త దరఖాస్తులు తీసుకోవడం ఎందుకు అని ప్రశ్నించారు. విధ్యుత్ రంగ సంస్థల ద్వార పథకాన్ని నేరుగా అమలు చేసే అవకాశం ఉందన్నారు. గృహ జ్యోతి పథకానికి కేటాయించిన బడ్జెట్ రాష్ట్రంలో పావుల శాతం మందికి కూడా సరిపోవు అన్నారు. ఇంత దగాపూరిత మోసపూరిత బడ్జెట్ ఎప్పుడూ చూడలేదు అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వ అసలు రంగు తెలంగాణ ప్రజలకు నేడు తెలిసిందన్నారు. తెలివి లేక అయినా లేదా మోసం చేయాలని ధోరణితోనే బడ్జెట్ ఉందన్నారు. ప్రభుత్వం పట్ల తెలంగాణ ప్రజలు తస్మాత్ జాగ్రత్త గా ఉండాలన్న జగదీష్ రెడ్డి, గ్రామాల్లోకి వచ్చే ప్రభుత్వ ప్రజాప్రతినిధులను ఆరు గ్యారంటీ అమలు పై ఎక్కడికక్కడ నిలదీయాలని పిలుపునిచ్చారు.

**యే గడ్డకు పోయినా గట్టెక్కలేరు**

రాష్ట్ర ప్రయోజనాల కోసం కృష్ణాజాలపై హక్కును కాపాడుకోవాలన్న సోయి లేని కాంగ్రెస్ ప్రభుత్వం మెడి గడ్డ కాదు కదా యే గడ్డకు పోయినా గట్టెక్కలేరని జగదీష్ రెడ్డి ఎద్దేవా చేశారు. కేఆర్ఎంబి లో సంతకాలు పెట్టి అడ్డంగా దొరికిపోయారు అన్నారు.సంతకాలు పెట్టింది మాకు తెలవదనడం సిగ్గుచేటను అన్నారు. కృష్ణా జలాల విషయంలో ఎందుకు ఈ రోజు వరకు ఈరోజు వరకు కేంద్రాన్ని అడగడం లేదని ప్రశ్నించారు? కాంగ్రెస్ దొంగతనాలను బయటపెట్టాలని నల్గొండ సభకు శ్రీకారం చుట్టామన్న జగదీష్ రెడ్డి నల్లగొండ అలా పెడితే ఎందుకు భయపడుతున్నారో భుజాలు తడుముకుంటున్నారో అర్థం కావడం లేదన్నారు. కాలేశ్వరం కు పోతే కృష్ణా జలాల హక్కులు ఎలా వస్తాయో అర్దం కావడం లేదన్నారు. పంచాయతీ కృష్ణా జిల్లాలో అయితే గోదావరి కి పోవడం ప్రజలు డైవర్ట్ చేయడం కోసమే అన్నారు. కాంగ్రెస్ దొంగ వేషాలను బయట పెట్టాలని నల్గొండ సభకు శ్రీకారం చుట్టామన్నారు. కృష్ణ నీటి విషయంలో కాంగ్రెస్ నేతలు దొరికిన దొంగలుగా అభివర్ణించారు. కృష్ణ అప్పులను కాపాడుకుంటే రైతులు వెంటపడి తరుముతార న్నారు.

**ఓటుకు నోటు కేసు విచారణ సజావుగా సాగాలనే మధ్యప్రదేశ్ బదిలీ కోరాం**

ఓటుకు నోటు కేసు విషయంలో ముఖ్యమంత్రి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని జగదీష్ రెడ్డి ఆరోపించారు. గతంలో విచారణ కొనసాగకుండా ఆపే ప్రయత్నం చేశారని, అధికారంలోకి రాగానే విచారణ కు తొందరపెట్టి తప్పించుకునీ బయటపడే ప్రయత్నం చేస్తున్నారన్నారు. నిందితుడు అధికారంలో ఉంటే విచారణ సజావుగా సాగదు అన్నారు. అందుకే పక్క రాష్ట్రానికి బదిలీ చేయాలని సుప్రీమ్ ను ఆశ్రయించామని అన్నారు. అన్ని వ్యవస్థలు ప్రభుత్వం కంట్రోల్ లో ఉంటే సాక్ష్యాలు ప్రభావితం ప్రలోభాలకు కూడా అయ్యే అవకాశం ఉందన్నారు. గతంలో తమిళనాడు ముఖ్యమంత్రిగా జయలలిత విషయం లో కూడా ఇదేవిధంగా జరిగిందన్నారు.

# కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక.

**కోదాడ అక్షిత ప్రతినిధి**



కోదాడ పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం క్లబ్ ఆడిటోరియంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు సమక్షంలో సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గాయం. పట్టాభి రెడ్డి, ఉపాధ్యక్షులు వేనేపల్లి. సత్యనారాయణ, కార్యదర్శి బొల్లు. రాంబాబు, జాయింట్ కార్యదర్శి చింతలపాటి. చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులుగా పసుపులేటి. నాగేశ్వరరావు, ఓరుగంటి. రవి, పాశం.నాగిరెడ్డి, గుండపునేని. వేణుగోపాలరావు, కారుమంచి.సత్యనారాయణ,జి.రాబిన్, వంశీకృష్ణ లను ఎన్నికల అధికారి, అడ్వకేట్ ఎస్.రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యం లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ కోదాడ పబ్లిక్ క్లబ్ కు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల.లక్ష్మీనారాయణ రెడ్డి,మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు. పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా. సీతయ్య, వంగవీటి.రామారావు, రావెళ్ల. సీతారామయ్య పాల్గొన్నారు..

# ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల సమగ్ర సర్వే వివరాల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలి...!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

శనివారం నాడు, ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మీ పథకం కింద గ్యాస్ సబ్సిడీ అర్జీదారుల సమగ్ర వివరాలను యాప్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి పట్టణంలో గణేష్ వాడ లో పర్యటించారు. గ్రామ, వార్డు, స్థాయిలో పిపి యాప్ లో ఏ విధంగా నమోదు చేస్తున్నారనే వివరాలన స్వయంగా పరిశీలించి బృందం సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ ఎం.రోజా రాణి, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, సంబంధిత అధికారులు, ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పాదకత సంస్థలతో రైతులకు మేలు

(మొదటి పేజీ తరువాయి)

విధానం, నిమ్మకాయ ఒరుగుల తయారీ విధానం ,కష్టం హైరింగ్ సెంటర్, సోలార్ కోల్డ్ రూమ్, ఇన్పుట్ షాపులలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తయారు చేస్తున్న విధానం, భవిష్యత్తులో చేయబోయే నిమ్మకాయ పచ్చడి, నిమ్మకాయ జ్యూస్, నిమ్మకాయ పీల్స్ తయారీ గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కొంతమంది రైతులు కలిసి రైతు ఉత్పాదక సంస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా రైతు ఉత్పాదకతలో నష్టాలు తగ్గించుకోవడమే కాకుండా, లాభాలు పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి ఒక్కో స్పెషలైజేషన్ లో 100 రైతు ఉత్పాదక సంస్థలను తయారు చేస్తామని తెలిపారు. ముఖ్యంగా తేనెటీగల పెంపకం, మష్రూమ్ వ్యవసాయం ,చేపల పెంపకంవంటివి ఎఫ్ ఎఫ్ పి ఓ లతో సమీకృతం చేస్తామని వెల్లడించారు. అన్ని శాఖల సమన్వయంతో కట్టంగూర్





లో నిర్వహిస్తున్న ఎఫ్ పి ఓ విధానం బాగుందని, కట్టంగూరు ఎఫ్ పిఓ అభివృద్ధికి తన పరిధిలో మరిన్ని అవకాశాలను కల్పిస్తామని



తెలిపారు. కూరగాయలు, పండ్ల వ్యర్థాలతో ఎరువుల తయారీ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆమె సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి సంగీత లక్ష్మీ, డి ఆర్ డి ఏ పి డి కాలిందిని, నాబార్డ్ డిఎం వినయ్ కుమార్, ఎల్డీఎం శ్రమిక్, నకిరేకల్ నియోజకవర్గం ఉద్యాన అధికారి రావుల విద్యాసాగర్, వ్యవసాయ అధికారులు శ్రీనివాస్ ,గిరి ప్రసాద్, జానిమియా కట్టంగూరు రైతు ఉత్పాదక సంస్థ అడ్వైజర్, నల్గొండ మాజీ శాసనసభ్యులు నంధ్యాల నర్సింహారెడ్డి, కట్టంగూరు ఏప్ పి వో చైర్మన్ చాగొని సైదమ్మ తదితరులు ఉన్నారు.



# ఖమ్మం కాంగ్రెస్ నాయకులు ముస్తఫా జన్మదిన వేడుకలు

## - ముస్తఫా యువసేన అభిమానుల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు 57వ డివిజన్ కార్పొరేటర్ భర్త ఎండీ ముస్తఫా పుట్టినరోజు వేడుకలు ముస్తపా యువసేన అభిమానుల డివిజన్ వ్యాప్తంగా పలుచోట్ల సేవాకార్యక్రమాలు నిర్వహించారు. రక్తదాన కార్యక్రమం వృద్ధులకి మహిళలకి అనేక మందికి నేత్ర కంటి చూపు పరీక్షలు జరిపించి అనేక మందికి కళ్ళజోడుని పంపిణీ చేశారు చదువుకునే స్కూల్ పిల్లలకి దంత సమస్యలు లేవనెత్తకుండా వారికి కావలసినటువంటి మెడిసిన్స్ మందు సామాగ్రి ఇచ్చారు. కేక్ కటింగ్ లు నిర్వహించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. డివిజన్ క్యాంప్ క్యాంప్ కార్యాలయంలో కేక్ ను కట్ చేశారు. ఆయా ప్రాంతాల్లోని వృద్దాశ్రమాలు అనాథాశ్రమాలు మానసిక వికలాంగుల కేంద్రాల్లో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. పలు చోట్ల



పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మంచితనం కలుపుగోలు తనంతో అందరినీ సమన్వయం చేసుకునే తీరు ముస్తఫా అన్న సొంతమని కొనియాడారు. ప్రజలను అక్కున చేర్చుకునే ఆత్మీయ నేస్తంగా సీఎం రేవంత్ రెడ్డి రేణుక చౌదరి భట్టి విక్రమార్క శ్రీనివాసరెడ్డి. పక్షాన ముస్తఫా అన్న నిలవడం హర్షణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శ్రావణ్ దేవళ్ళ ప్రసాద్ కార్యకర్తలు ముస్తఫా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలను బట్టి అన్ని రంగాలని అభివృద్ధి పరిచే విధంగా బడ్జెట్... పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**



మార్పును కోరుతూ స్వేచ్ఛ సాధించుకున్న ప్రజానీకానికి నమస్కరిస్తూ భారత రాజ్యాంగ పీఠికను గుర్తు చేసుకుంటూ సమానత్వమే మా ప్రభుత్వ లక్ష్యం అనే స్ఫూర్తితో అసెంబ్లీలో డిప్యూటీ సీఎం,ఆర్థిక శాఖ మాత్యులు భట్టి విక్రమార్క మల్లు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 275891 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు, నిరుద్యోగులకు, రైతులకు ఇలా అన్ని వర్గాలకు ఉపయోగపడేలా ఉందని పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగ%శీ% పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందన తెలియజేశారు. గత ప్రభుత్వం కొన్ని విషయాల్లో అవలంభించాల్సిన తీరుగా కాక కేవలం ఆడంబరాలకు, హంగులకు, ఆర్భాటాలకు పోయి అనేక రకాలుగా బడ్జెట్ ని తప్పుదారి పట్టించిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనా విషయంలో కేవలం ప్రజల శ్రేయస్సు కోసం,సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాల కోసం అన్ని వర్గాలకు సమన్యాయం చేసేవిధంగా బడ్జెట్ ను రూపొందించిందని చెప్పారు. ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమంలో కొత్త శకానికి నాంది పలికిందని, మాది ప్రజల ప్రభుత్వం అని ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేరుస్తున్నామని అన్నారు.

# కొనసాగుతున్న ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్ఎల్ సి)...!

## ఈవీఎంల ఎఫ్ఎల్ సీ రికార్డుల పరిశీలన...!!

## జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య....!!!



**జనగామ ,అక్షిత ప్రతినిధి:**

శనివారం నాడు, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కలెక్టరేట్



కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్లో ఈవీఎం యంత్రాల (ఎఫ్ఎల్ సీ) ప్రక్రియ 6వ రోజు కొనసాగుతోంది. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల, సమక్షంలో ఇంజనీర్ల ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య పరిశీలించారు. ఈ తనిఖీ ప్రక్రియ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సాంకేతిక నిపుణులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 14 లోగా ఎఫ్ఎల్ సీ పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ మొదటి దశ తనిఖీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పి. రవీందర్, సాంకేతిక నిపుణులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బోగారంలో అంబేద్కర్ విగ్రహ దాత కు ఘనంగా సన్మానం

## - సత్కరించిన యువజన సంఘం అధ్యక్షులు, కమిటీ సభ్యులు

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

బోగారం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు మేడి అంజి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కార్యక్రమానికి విగ్రహ దాత ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ ను కమిటీ అధ్యక్షులు, సభ్యులు కలసి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపి, శాలువాతో సన్మానినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మేడి కృష్ణ, విగ్రహ ఏర్పాటు కమిటీ అధ్యక్షులు మేడి రవీందర్, గౌరవ అధ్యక్షులు మేడి యాదయ్య, ఉపాధ్యక్షులు చింతల మల్లేష్, మేడి సాయి బాబా, ప్రధాన కార్యదర్శి చింతల వెంకటేష్, కోశాధికారి మేడి నర్సింహా, సహాయ కార్యదర్శి మేడి రామలింగం, సభ్యులు మేడి నర్సింహా, మేడి మల్లేష్, చిరంజీవి, నాయకులు ఎస్కే. మోహిన్, జల్లా శ్రీనివాస్, జరుపటి రాంబాబు, బిన్.యాదవ్, బైకానీ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీల అభివృద్ధి కొరకు 2,262 కోట్ల బడ్జెట్ కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు

**కోదాడ అక్షిత ప్రతినిధి**



అన్ని వర్గాలకు సమన్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని. 2024-2025 రాష్ట్ర బడ్జెట్ లో 2,262 కోట్లు మైనారిటీ ల కోసం కేటాయించడం అభినందనీయమని సీఎం రేవంత్ రెడ్డి కి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి రాష్ట్ర మంత్రులకు,ఎమ్మెల్యే లకు కోదాడ నియోజకవర్గ మైనారిటీల తర్పున ముస్లిం మైనార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఎస్ కే నజీర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కరెంట్ షాక్ తో మూగజీవాలు మృతి

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

విద్యుత్ ఘాతంతో మూగజీవాలు బలైన సంఘటన శనివారం నాంపల్లి మండల పరిధిలోని గుర్రంపోడ్ రోడ్ మూలమలుపు వద్ద జరిగింది. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం రెండు మేకలు(మూగజీవాలు) మేతమేసుకుంటూ వెళ్లి 11 కెవి ట్రాన్స్ఫార్మర్ వైర్లు తగలడంతో రెండు మేకలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాయి. విషయం తెలుసుకున్న వెంటనే స్థానికులు విద్యుత్ శాఖ వారికి సమాచారం తెలుపగా విద్యుత్తు ఆఫ్ చేయించారు. కుటుంబీకులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ 11కేవీ ట్రాన్స్ఫార్మర్ చుట్టూ కనీసం ఫెన్సింగ్, జాలి కూడా లేదని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ట్రాన్స్ఫార్మర్ మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ఉందని తెలిపారు. అక్కడే మూలమలుపు, కుంట సమీపంలో ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో వాహనదారులకు సైతం ప్రమాదకరంగా ఉందని విద్యుత్ అధికారులకు ఎన్నోసార్లు విన్నవించిన పట్టించుకోలేదని అంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ఫెన్సింగ్ వైర్ లేదా జాలి ఉండేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆ స్థలం నుంచి ట్రాన్స్ఫార్మర్ తొలగించి వేరే స్థలం వద్ద ట్రాన్స్ఫార్మర్ ఉండేలా చూడాలని కోరారు. రెండు మూగజీవాలు చనిపోయినందున వారి కుటుంబానికి సంబంధిత విద్యుత్ అధికారులు ఘటన స్థలం పరిశీలించి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని పలువురు కోరారు.

# కోదాడ మున్సిపాలిటీలో కొలువుదీరిన కొత్త చైర్మన్, వైస్ చైర్మన్

చైర్మన్ గా సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ గా కందుల కోటేశ్వరరావు ప్రమాణస్వీకారం

నూతన చైర్మన్ వైస్ చైర్మన్ లకు నియామక పత్రాలు అందజేసిన ఆర్డీవో సూర్యనారాయణ

చైర్మన్ వైస్ చైర్మన్ లకు ఘనంగా అభినందనలు

కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి ఉంటాం.. నూతన చైర్మన్ సామినేని ప్రమీల వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు











**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ మున్సిపల్ చైర్మన్ గా సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ గా కందుల కోటేశ్వరరావు ను మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో శనివారం ఎన్నుకున్నారు. కోదాడ ఆర్డిఓ ఆర్ సూర్యనారాయణ నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లకు నియామక పత్రాలు అందజేశారు. చైర్ పర్సన్ గా సామినేని ప్రమీల వైస్ చైర్మన్ గా కందుల కోటేశ్వరరావులతో ఆర్డీవో ప్రమాణ





స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ కోదాడ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు తమను ఎన్నుకున్నా కౌన్సిల్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన చైర్ పర్సన్ వైస్ చైర్మన్ లకు పూలమాలలు శాలువులతో ఘనంగా అభినందించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నా యక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు టి పి సి సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు కోదాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంగవీటి రామారావు సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు మాజీ సర్పంచ్ పారా సీతయ్య కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## సర్వారం లో మెడికల్ క్యాంపును సందర్శించిన డి ఎం హెచ్ ఓ డాక్టర్ కోటాచలం



**గరిడేపల్లి అక్షిత న్యూస్**

గరిడేపల్లి మండలం,కల్మలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సర్వారం గ్రామంలో గత కొద్దీ రోజులుగా విష జ్వరం కేసులు నమోదు అవుతున్న దృష్ట్యా శనివారం రోజు సూర్యాపేట జిల్లా మెడికల్ అధికారి (డిఎంహెచ్ఓ) డాక్టర్ కోటాచలం, జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్య గౌడ్ తో కలిసి సర్వారం గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును సందర్శించడం జరిగింది. వారు మాట్లాడుతూ గ్రామంలో ఇప్పటివరకు 74 మందికి రక్త పరీక్షలు నిర్వహించగా 17 మందికి డెంగ్యూ వ్యాధిగా నిర్ధారణ అయింది అని డాక్టర్ సింహచలం చెప్పారు.మరియు గ్రామంలో మురికినీటి కాల్వలను మరియు వాటర్ ట్యాంక్ గేట్ వాల్వును ను పరిశీలించారు ముఖ్యంగా డ్రైనేజీలలో త్రాగు నీటి పైపులు మురికి కాలువలలో మునిగి ఉండి నీరు కలుషితం అయ్యి మరియు కాలువలలో మురికి నీరు నిలువ ఉండడం వలన దోమలు వృద్ధి చెంది జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు పారిశుధ్య లోపం లోపించింది అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రత మరియు వ్యాధులపై అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. సర్వారం గ్రామంలో జ్వరాలు తగ్గేవరకు మెడికల్ క్యాంపును కొనసాగించాలని వైద్యాధికారిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్ కుమార్ డాక్టర్ శృతి, మాస్ మీడియా అధికారి అంజయ్య గౌడ్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరాజు ,హెచ్ ఇ ఓ రామకృష్ణ,సూపర్వైజర్ వెంకటేశ్వర్లు, గ్రామ సె క్రటరీ బాలాజీ, ఏఎన్ఎం అనిత, ఆశా కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం,గడ్డిపల్లిలో రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన

**గరిడేపల్లి అక్షిత న్యూస్**

శ్రీ అరబిందో కృషి విజ్ఞాన కేంద్రం-గడ్డిపల్లి లో ఫిబ్రవరి 12 వ తేదీన (సోమవారం నాడు) రైతు సదస్సు మరియు వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమం ఉదయం 9:00 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడునని, రైతులు మరియు కంపెనీ వాళ్ళ తమ ఉత్పత్తులను స్టాల్లో ప్రదర్శించవచ్చునని మరియు ఈ కార్యక్రమంలో వ్యవసాయానికి సంబంధించిన అంశాలపై నమూనాల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు కే.వి.కే ఇంచార్జ్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ డి. నరేష్ తెలిపారు. ముఖ్య అతిథిలుగా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్), ఐసిఏఆర్-న్యూ ఢిల్లీ డా. ఉద్ధం సింగ్ గౌతం, అటారీ హైదరాబాద్ డైరెక్టర్ డా.షేక్ యన్ మీరా మరియు శాస్త్రవేత్తలు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆధునిక వ్యవసాయ పద్ధతులపైన మరియు యంత్రాల ప్రదర్శన, మన జిల్లాలో పండించే పంటలలో అధిక దిగుబడికి సలహాలు, సూచనలు, ప్రకృతి వ్యవసాయం పై అవగాహణ మరియు అధిక సాంద్రత ప్రత్తి సాగుపైన రైతులతో చర్చా గోష్టిని ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున రైతు సోదరులు పెద్ద సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాగలరని మనవి చేసినారు.

# విద్యార్థుల ఫీజు రీయంబర్స్ మెంట్స్, మెస్ ఛార్జీల పై స్పష్టత కరువు

## యూనివర్శిటీల అభివృద్ధికి నిధులు శూన్యం . ఏ.ఐ.ఎఫ్.డి.ఎస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు - పల్లె మురళీ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య జిల్లా కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది.-అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.8% మాత్రమే కేటాయించింది. అంటే విద్యారంగానికి 21,389 కోట్ల రూపాయలు కేటాయించింది. గత బడ్జెట్ తో పోల్చినప్పుడు కేవలం 2,296 కోట్లు విద్యారంగానికి పెరిగినట్లు ఉన్నా మొత్తం బడ్జెట్ పోల్చినప్పుడు పెరిగింది ఇది చాలా తక్కువ గత విద్యారంగ బడ్జెట్ తో పోల్చినప్పుడు కేవలం 1.31 % మాత్రమే పెంచారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య యే మాత్రం అభివృద్ధి కాదని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య భావిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పిన కేటాయించింది 500 కోట్ల రూపాయలు మాత్రమే, 500 కోట్లతో ఎలా వీటిని నిర్వహిస్తారని ఏ ఐ ఎఫ్ డి ఎస్ ప్రశ్నిస్తుంది. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో యూనివర్శిటీలు దెబ్బతిన్నాయి.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మెస్ ,భవనాలు, ఖాళీల భర్తీ, మౌళిక సదుపాయాలు కల్పిస్తామని ప్రతి యూనివర్శిటీకి అభివృద్ధికి నిధులు ఇస్తామని చెప్పారు. ఉస్మానియా కు 1000కోట్లు ,మహిళ యూనివర్శిటీఅభివృద్ధి కోసం నిధులు నిర్వహణ, బాసర ఐఐటి అభివృద్ధి, అలాగే ఉమ్మడి మెదక్ జిల్లా లో గత ప్రభుత్వాము మినీ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టింపు లేదు ఆదిలాబాద్ జిల్లా కేంద్రాలలో నూతన యూనివర్శిటీలు కోసం కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ



యూనివర్శిటీలు అభివృద్ధి కోసం 500కోట్లు మాత్రమే కేటాయించారు. రాష్ట్రంలో ఉన్న 11 రాష్ట్ర యూనివర్శిటీలకు కనీసం నిర్వహణకు కూడా నిధులురావు. ఒక్క ఉస్మానియా యూనిర్శిటీకే 350 కోట్లు పైగా నిర్వహణకు అవసరం. కాకతీయ, మహాత్మాగాంధీ, తెలంగాణ, శాతవాహన, జెఎన్టీయుహెచ్, ఫైన్ ఆర్ట్స్, మహిళా యూనివర్శిటీ,అగ్రికల్చర్ యూనివర్శిటీ,వెటర్నరీ, హార్టీకల్చర్ లాంటి వాటికి నిధులు కేటాయింపులు లేవు. తమ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ప్రకారం బాసర ఐఐఐటిల లాగా మరో రెండు కేటాయిస్తామని చెప్పి వాటి గురించి కూడా ప్రస్థావన లేదు.- పాఠశాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ ,మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు ,మౌళిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని ఏ ఐ.ఎఫ్ డి . సి భావిస్తోంది.ం- గురుకులాలు నిర్మాణం కోసం 1546కోట్లు కూడా సరిపోవని 800 పైగా గురుకూలాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌళిక సదుపాయాలు లేవు.- ఈబడ్జెట్లో గత ఆరేళ్ళ నుండి పెండింగ్ ఉన్న స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ 7200 కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. వాటికి విడుదల కోసం నిధులు కేటాయించలేదు. గురుకులాలు, కెజిబివిలు, సంక్షేమ వసతిగృహలకు గత సంవత్సరం నుండి మెస్ ఛార్జీలు పెండింగ్ ఉన్నాయి. వాటి నిధులు గురించి కూడా ప్రస్తావన లేదు. అందుకే ఈ ప్రభుత్వం గత ప్రభుత్వం లాగా కాకుండా 15% నిధులు విద్యారంగానికి కేటాయిస్తామని చెప్పి 7.8% నిధులు మాత్రమే కేటాయించారు. నిధులను పెంచి ప్రభుత్వ విద్యారంగాని అభివృద్ధి చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య డిమాండ్ చేస్తోంది. లేకపోతే విద్యార్థులను కలుపుకుని రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని ఏ ఐ. ఎఫ్ డి ఎస్ తెలిపింది.

# చాయ్ కోసం వెళ్తుండగా రైలు ఢీకొని ఒకరి మృతి



**అక్షితన్యూస్ ఘట్కేసర్ శనివారం 10**

చాయ్ కోసం పట్టాలు దాటి వెళ్తుండగా రైలు ఢీకొని ఓ విశ్రాంత రైల్వే ఉద్యోగి మృతి చెందారు. ఘట్కేసర్ రైల్వే స్టేషన్ వద్ద విశ్రాంత రైల్వే ఉద్యోగి రాజయ్య (65) చాయ్ తాగడం కోసం శనివారం పట్టాలు దాటుతున్నారు. ఈ క్రమంలో రైలు ఢీకొని రాజయ్య రెండు కాళ్లు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో స్థానిక ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ చనిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**మరిపెడ అక్షిత ప్రతినిధి:-**



స్కూల్ బస్సు బైకు ఎదురుగా ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం భూరహన్ పురం గ్రామ శివారు జాతీయ రహదారి 365 పై శనివారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం మరిపెడ మండలం గుండేపూడి గ్రామానికి చెందిన బాధవత్ శంకర్ తానంచర్ల నుంచి బురహాన్ పురం వైపునకు వస్తున్నాడు. అదేవిధంగా మరిపెడ మరిపెడలోని ఒక ప్రైవేటు స్కూలుకు చెందిన బస్సు విద్యార్థులను తీసుకొచ్చేందుకు తానం చర్ల వైపునకు వెళ్తోంది. ఈ క్రమంలో బురహాన్ పురం శివారులో శంకర్ బైకు నేరుగా స్కూల్ బస్సు కు వచ్చి ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుడు అతివేగంగా వచ్చి బస్సును ఢీ కొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక దర్యాప్తు చేశారు.

# వదంతులు నమ్మొద్దు

## -హనుమకొండ ఏసీపీ కిరణ్ కుమార్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

చిన్నపిల్లలను అపహరించే ముఠా నగరంలో ప్రవేశించిందని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారాన్ని ప్రజలెవరూ నమ్మవద్దని హనుమకొండ ఏసీపీ వెల్లడించారు. ఈ మేరకు ఏసీపీ కమిషనర్ కార్యాలయం నుంచి శనివారం ప్రకటన విడుదల చేశారు. పిల్లలను ఆపహరించేందుకు ఎలాంటి ముఠాలు నగరంలోకి రాలేదని, అసత్యప్రచారాలు నమ్మవద్దన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసు యంత్రాంగం పటిష్ఠమైన నిఘాతో బందోబస్తు నిర్వహిస్తున్నా రన్నా రు.. సామాజిక మాధ్యమాల్లో అసత్యాలు ప్రచారం చేయటం



సరికాదన్నారు. అనుమానా స్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100, పోలీసు కంట్రోల్ రూమ్ 8712 685070నెంబరుకు సమాచారం అందించాలన్నారు.

# వరంగల్ సిపి నీ మర్యాదపూర్వకంగా కలిసిన ఇన్స్పెక్టర్లు




**వరంగల్, అక్షిత బ్యూరో:**

నూతనంగా స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ధర్మసాగర్, జనగామ ఇన్స్ స్పెక్టర్లు విశ్వేశ్వర్, రఘు తో పాటు వి. ఆర్ కు వచ్చిన చేరాలు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ను మార్యాదపూర్వకంగా



కలుసుకొని పూల మొక్కలను అందజేశారు. బాధ్యతయుతంగా విధులు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ నూతన ఇన్స్ స్పెక్టర్లకు సూచించారు.

## రాష్ట్ర బడ్జెట్ పేద మధ్య తరగతికి భరోసా

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద మధ్య తరగతికి కుటుంబాలకు భరోసా కల్పించిందని కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ నాయకులు బొబ్బిళ్ళపాటి బాబురావు హర్షం వ్యక్తం చేశారు.ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడి ఆరు గ్యారెంటీల అమలుకు 53,196 కోట్లు కేటాయించడం పేద మధ్యతరగతి కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతుందన్నారు అలాగే సాగునీటి రంగానికి 28,024 కోట్లు దళితుల సంక్షేమానికి 21 వేల 874 కోట్ల కేటాయించడంపై ఆనందం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సంక్షేమానికి పెద్ద పీట వేసిందని ఈ బడ్జెట్ కేటాయింపులే కొలమానం అన్నారు.

# ఐ.పీ.ఎస్ ప్రకాష్ రెడ్డి ని డైరెక్టర్ (ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ అండ్ డయాస్టర్ మేనేజ్మెంట్) మరియదాపూర్వంగా కలిసినఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**



శనివారం ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ప్రకాష్ రెడ్డి ఐ.పీ.ఎస్(డైరెక్టర్ ఎన్ఫోర్స్మెంట్, విజిలెన్స్ అండ్ డయస్టర్ మేనేజ్మెంట్. జీ.హెచ్.ఎం.సీ) ని వారి యొక్క కార్యాలయంలో వారిని పలువురు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులచే మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ హయత్ నగర్ డిపో పోయే రహదారి పక్కన ఉన్న కృష్ణవేణి హాస్పిటల్ నుంచి డిపో కు పోయే దారి హాస్పిటల్స్ యాజమాన్యం కొంత మేర దారి అక్రమించడం జరిగింది. అట్టి దారి నందు రెండు బస్ డిపోలు,కోర్టు, కాలేజ్,దాదాపు 14 కాలనీలకు సంబంధించిన దారి ఉండడం జరిగింది. అట్టి హాస్పిటల్ యాజమాన్యం రోడ్డు అక్రమించడం వల్ల ప్రతి నిత్యం ట్రాఫిక్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. కావున అట్టి హాస్పిటల్ యాజమాన్యం వారిని పిలిపించి చుట్టుపక్కల వారికి తగు న్యాయం చేయాలని కోరారు. వెంటనే స్పందించిన ప్రకాష్ రెడ్డి సంబంధించిన హాస్పిటల్ వారిని పిలిపించి వారిచే మాట్లాడి తగు న్యాయం చేస్తామని తెలిపారు. దానికి పలువురు కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఇదే విషయం గూర్చి జీ.హెచ్.ఎం.సీ. కమిషనర్ రోనాల్డ్ రాస్ ని కలిసి హాస్పిటల్ విషయం గూర్చి వివరించారు .దానికి వారు సానుకూలంగా స్పందించి అధికారుల దగ్గర నుండి నివేదిక తెప్పించుకొని తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# మోడీ మూడోసారి గెలిస్తే ప్రమాదమే

**-కక్ష సాధింపులో జాతీయ దర్యాప్తు సంస్థలు**

**-జల రాద్ధాంతం సమస్యకు పరిష్కారం కాదు.**

**-సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో బాగం**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మోడీ మూడోసారి అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్య మనుగడ ప్రశ్నార్ధకమవుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు.జరగబోయే ఎన్నికలే చివరి ఎన్నికలు అవుతాయని ఆ తర్వాత నియంతృత్వం అమలవుతుందని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా సమితి సమావేశం శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో పగడాల మల్లేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ బిజెపి నియంతృత్వ, ఏకపక్ష విధానాలను అవలంభిస్తుందన్నారు. గతంలో ఏ అధికార పార్టీ చేయని విధంగా విపక్ష మొత్తాన్ని పార్లమెంటు నుంచి బయటకు పంపించి చట్టాలలో మార్పు చేశారన్నారు.భారత సంహిత సవిదాన్ విద్యా చట్టాన్ని తీసుకు వచ్చారని ఈ చట్టం ద్వారా భారతదేశ చారిత్రిక పురుషులను విస్మరించి మతోన్మాద శక్తులకు పాఠ్యపుస్తకాల్లో స్థానం కల్పించారని హేమంతరావు ఆరోపించారు. ఇప్పటికే జాతీయ దర్యాప్తు సంస్థలు కక్ష పూరిత వైఖరిని అవలంభిస్తున్నాయని తమకు రాజకీయంగా గిట్టని వారిపై కక్ష తీర్చుకునేందుకు వీటిని ప్రయోగిస్తున్నారన్నారు. భారతరత్న అవార్డులను సైతం బిజెపి రాజకీయంగా వాడుకునేందుకు ప్రయత్నిస్తుందని అందులో భాగమే ఆర్ఎల్ పార్టీ బిజెపికి మద్దతు అని హేమంతరావు తెలిపారు. క్రమేపి విపక్ష పార్టీలను ఇబ్బందులకు గురి చేయడం ద్వారా తమ వైపుకు తిప్పుకుంటున్నారని ఈ క్రమంలోనే నితీష్ కుమార్ లాంటి వారు తిరిగి ఎన్డీఏ వైపు మొగ్గుతున్నారన్నారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్లో విపక్షం, అధికార పక్షం రెండు బిజెపి వైపే ఉండడం దురదృష్టకర పరిణామమన్నారు. దక్షిణాదిన పాగా వేసేందుకు బిజెపి శత విధాలా ప్రయత్నిస్తుందని హేమంతరావు తెలిపారు. తెలంగాణలో సైతం 13 శాతానికి పైబడి ఓట్లు సాధించిన బిజెపి పార్లమెంటు ఎన్నికల తర్వాత తెలంగాణలో ఏదో చేయాలన్న తాపత్రయంతో ఉందని అందువల్ల పార్లమెంటు ఎన్నికల్లో బిజెపికి స్థానం దక్కనియ్యరాదన్న ధృడ నిశ్చయంతో పని చేయాలన్నారు. ఇక తెలంగాణలో అధికార విపక్షాల మధ్య కృష్ణా జలాల రాద్దాంతం నడుస్తుందని పరస్పర విమర్శలు, ఆరోపణలు సమస్యకు పరిష్కారం కాదని హేమంతరావు అన్నారు. కృష్ణా రివర్ బోర్డుకు ప్రాజెక్టులను అప్పగించడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. శాస్త్రీయ పద్ధతిలో గత కేటాయింపులను దృష్టిలో ఉంచుకుని పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించి రేషన్ కార్డును ముడి పెడుతున్నందున తొలుత కొత్త రేషన్ కార్డుల జారీ పై దృష్టి సారించాలని హేమంతరావు కోరారు. 16 న జరిగే సార్వత్రిక సమ్మెలో సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలన్నారు.పార్టీ సంస్థాగత నిర్మాణం కర్తవ్యాలను పూర్తి చేయాలన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పార్టీ కార్యక్రమాలను భవిష్యత్ కార్యాచరణను ప్రకటించగా సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు రాష్ట్ర కంట్రోల్ కమిటీ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.




# పీవీకి భారతరత్న పట్ల డా. పులిపాటి ప్రసాద్ హర్షం

**-ఎన్టీఆర్ కి కూడా భారత రత్న ప్రకటించాలి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

బహుభాషా కోవిదుడు తెలంగాణ ముద్దు బిడ్డ భారత మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మహాత్మా గాంధీ ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ పేర్కొన్నారు.వివిధ రంగాల్లో అశేషమైన కృషి చేసిన వారికే ఈ అత్యున్నతమైన పురస్కారం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.తెలంగాణ గడ్డపై పుట్టి భారత ప్రధానమంత్రి స్థాయికి ఎదిగి ఒక ఆర్థికవేత్తగా సంస్కరణల రూపకర్తగా విశేష కృషి చేసిన పీవీ నరసింహారావుకు సముచిత గౌరవం లభించిందని పులిపాటి తెలిపారు. అయితే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పుట్టి తెలుగు చలన చిత్ర రంగంలో విశేష అశేష ఖ్యాతిని అందుకొని ఆ తర్వాత రాజకీయంలో రాణించి ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా పని చేసిన మహానేత నందమూరి తారక రామారావుకు సైతం భారతరత్న పురస్కారాన్ని అందించాలని పులిపాటి ప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తెలుగు రాష్ట్ర ప్రజలకు విభిన్నమైన పథకాలతో అనేక రకాలుగా సేవలందించిన నందమూరి కి భారతరత్న వంటి అత్యుత్తమ పురస్కారం దక్కాలని ఆయన అభిలషించారు.

# నమోదు తీరును పరిశీలించిన ఇంచార్జీ కమీషనర్....

**గ్యాస్ సంబంధ సమాచారం నమోదు చేస్తున్న ఆర్ పి లు,అంగన్వాడీ లు**

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేసే ప్రక్రియ లో భాగం గా గృహ జ్యోతి పథకంలో రూ 500 కు గ్యాస్ సిలెండర్కు సంబంధించిన సమాచారాన్ని కొంతమంది నగర వాసులు అసంపూర్ణం గా,తప్పుగా అందజేసిన నేపద్యం లో ఆర్ పి లు, అంగన్వాడీ లు ప్రజల నుండి వివరాలు సేకరిస్తూ ప్రత్యేక ఆప్ లో నమోదు చేస్తున్న తీరును బల్దియా ఇంచార్జీ కమీషనర్ రాధికా గుప్తా బల్దియా పరిధి శనివారం 33 డివిజన్ శాంతినగర్ లోని మహాత్మా గాంధీ కమ్యూనిటీ హాల్ లో, ఉర్సు క్షరిమాబాద్ లోని సి ఎస్ ఆర్ భవన్ లో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్,డిప్యూటీ కమిషనర్ కృష్ణ రెడ్డి టి పి ఆర్ ఓ రాజేష్ కుమార్ పాల్గొన్నారు..



# తెలంగాణలో బడుగు బలహీన వర్గాల సంక్షేమ బడ్జెట్ పట్ల నాగరాజు హర్షం



### -పాలేరు సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో తొలిసారిగా ప్రవేశపెట్టిన బడ్జెట్ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి బడ్జెట్ కేటాయింపు పట్ల పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు.నేలకొండపల్లిలో శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసారు. ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తరువాత ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ తోనే బడుగ బలహీన వర్గాల ప్రజల కష్టాలు దాదాపు తీరిపోనున్నాయని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూములు ఇస్తామని చెప్పి ప్రజలను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. ప్రభుత్వం చెప్పినట్టు 6ఆరు గ్యారంటీలను కూడా వంద రోజుల్లో అమలు చేస్తుందన్నారు.

# క్రీడా సంబురాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతాయి

### -జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్

### -ఆకట్టుకున్న స్మార్ట్ కిడ్జ్ విద్యార్థుల నృత్యాలు

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**






క్రీడా సంబురాలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపి నిత్యం చురుకుగా ఉంచుతాయని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి కొండపల్లి శ్రీరామ్ తెలిపారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల క్రీడా ప్రాంగణంలో శనివారం స్మార్ట్ కిడ్జ్ పాఠశాల క్రీడా సంబురాల బహుమతి ప్రధానోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లో చురుకుగా ఉండడానికి క్రీడలు దోహదపడుతున్నాయని తెలిపారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా ప్రోత్సహించాలని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలను చదువుకే పరిమితం చేయకుండా క్రీడా సాంస్కృతిక అంశాల్లోనూ ప్రోత్సహించాలని తెలియజేశారు.స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ప్రతి సంవత్సరం స్పోర్ట్స్ మీట్ పెట్టి క్రీడల్లో ప్రోత్సహించడం అభినందనీయమని శ్రీరామ్ పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ విద్యార్థులను చదువుకే పరిమితం చేయకుండా వారిలోని జిజ్ఞాసను పెంచేందుకు క్రీడా సాంస్కృతిక వైజ్ఞానిక అంశాల్లో తర్ఫీదిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. సభ అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు ముఖ్య అతిథి కొండపల్లి శ్రీరామ్ బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

### - దామెర ప్రాథమిక కొన్నంత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన



**నాంపల్లి, అక్షత న్యూస్:**

మండలంలోని దామెర గ్రామంలో ప్రాథమిక కొన్నంత పాఠశాల నందు శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అధికారులుగా ప్రజా ప్రతినిధులుగా ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు నిర్వహించి దిగ్విజయం చేశారు పాఠశాల విద్యార్థులలో కలెక్టర్ గా దామెర నాన్సీ, హెచ్.ఎం. గా గున్న బోయిన తేజ, డీఈవోగా ఎం స్వామి,ఎమ్మెల్యేగా దుర్గాప్రసాద్, ఎంఈఓ గా జి రోజా, ఆర్టీవో గా శృతి, విద్యాశాఖ కార్యదర్శిగా డి వైష్ణవి, తాసిల్దార్ గా డి చందన, సర్పంచ్ గా బి నాగరాజు,ఇతర అధికారులుగా మంత్రులుగా టీచర్స్ గా వివిధ పాత్రలు పోషించారు. వారి ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుషిపాక రఘుపతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి

### - ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆపద్బాంధవుడు రాజన్న

### -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండెబోయిన నాగార్జున యాదవ్

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీతో గెలుపొందిన కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండెబోయిన నాగార్జున యాదవ్, కోరారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కోమటి రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరుతో సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు రాజ్ గోపాల్ రెడ్డి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో ఎవరికీ ఎ ఆపద వచ్చినా క్షణం ఆలోచించకుండా



ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అని అన్నారు. మంత్రి పదవి ఇస్తే నియోజకవర్గం అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చెందుతుందని మారుమూల గ్రామాలు కూడా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని ఆయన కోరారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో శనివారం ప్రాథమిక పాఠశాలలో స్వపరి పాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా చింతకాయల వాణి, విద్యాశాఖ మంత్రిగా సంగపాక భవిత , కలెక్టర్ గా కన్నెబోయిన ఉదయ్ శ్రీ , డీఈవోగా బేక్కంటి రితిక ,ఎండిఓ పిట్టల ప్రవళిక ఎమ్మార్వో గుండపూరి శివ , ఎంఈఓ గా గుండు సాత్విక్ లు వివిధ పోస్టులలో హెూదాల్లో క్రమశిక్షణతో చాలా హుందాగా వ్యవహరించారు. మీరు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవ చేయాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇష్టంతో కష్టమైన సరే భవిష్యత్తులో వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి ఉన్నంత పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం అని ప్రధానోపాధ్యాయులు ఏ.కనక సేన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల జీ.గణేష్ , గోపాల్ రెడ్డి , వి. యోగితా బాలి , ఎం.భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ యాజ్ ప్లాస్టిక్ విక్రయిస్తున్న దుకాణాలు సీజ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పరిధిలోని పిన్న వారి వీధి, ఓల్డ్ బీట్ బజార్ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధం గా సింగిల్ యుజ్ ప్లాస్టిక్ విక్రయిస్తున్న 8 దుకాణాల పై బల్దియా కు చెందిన అధికారులు,సిబ్బంది శనివారం ఆకస్మిక దాడులు నిర్వహించి ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకొని ప్లాస్టిక్ విక్రయిస్తున్న విక్రయదారుల కు ? 1 లక్ష 3 వేల పెనాల్టీ విధించి అట్టి దుకాణాలను సీజ్ చేసి ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకున్నట్లు బల్దియా ముఖ్య ఆరోగ్యాధికారి డా.రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా సి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ నగరాన్ని ఇప్పటికే ప్లాస్టిక్ ఫ్రీ నగరంగా ప్రకటించడం జరిగిందని, ఇట్టి నేపథ్యం లో బల్దియా వ్యాప్తంగా ఉన్న ప్లాస్టిక్ దుకాణదారులతో గతంలో సమావేశం ఏర్పాటు చేసి సింగల్ యూజ్ ప్లాస్టిక్ ను విక్రయించవద్దని సూచించడం జరిగిందని అయినప్పటికీ కొంతమంది సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి రావడం జరిగినా క్రమంలో దాడులు నిర్వహించి దుకాణాలను సీజ్ చేయడం జరిగిందని,భవిష్యత్తులో సింగిల్ యుజ్ ప్లాస్టిక్ ను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శానిటరీ సూపర్ వైజర్లు సాంబయ్య,నరేందర్ సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో సప్తగిరి ఫ్లెక్స్ ప్రింటింగ్ ప్రారంభం.

**అధునాతన ఫ్లెక్స్ ప్రింటింగ్ మిషన్ ఏర్పాటు అభినందనీయం.**

**కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు.పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్థి.సుబ్బారావు. టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి**

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ నియోజకవర్గ ప్రజలకు నూతన టెక్నాలజీ తో సప్తగిరి ఫ్లెక్స్ ప్రింటింగ్ మిషన్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి. చందర్ రావు పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి. సుబ్బారావు టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సప్తగిరి ఫ్లెక్స్ ప్రింటింగ్ మిషన్ ను వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు. పాండురంగారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వంగవీటి. రామారావు,తొండపు. సతీష్, నంబూరి. సూర్యం,ఫ్లెక్సీ ప్రింటింగ్ నిర్వాహకులు వనం. సప్తగిరి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పప్పు ధాన్యాల సాగుతో రైతులకు మేలు

## ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత

**అందోలు, అక్షిత ప్రతినిధి :**

రైతులు పప్పు ధాన్యాలు సాగు చేయడంతో భూ సారం పెరిగి మేలు చేకూరుతుందని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సరిత అన్నారు. శనివారం ప్రపంచ పప్పు దినుసుల దినోత్సవం సందర్భంగా అందోల్ మండలంలోని కన్సన్ పల్లి గ్రామంలో ఏరువాక కేంద్రం వ్యవసాయ విద్యార్థులు, శాస్త్రవేత్తలు పప్పుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పప్పు దినుసుల సాగుతో భూమి చీడ పీడలను తట్టుకుంటుందని చెప్పారు. నేల గుల్ల బారి వానపాములు వృద్ధి చెందుతాయని చెప్పారు. నేలలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు.జీవ వైవిధ్యం, నేలలో సేంద్రియ కర్బన్ శాతం పెరుగుతుందన్నారు. పప్పు జాతి ధాన్యాలు సాదరంగా ఇతర జాతి వాటి తో పోలిస్తే అధికమొత్తం లో ప్రోటీన్ ను కలిగివుంటాయన్నారు. పప్పుధాన్యాలు సాధారణంగా లెగుమ్ జాతికి చెందిన మొక్కలను ఉత్పత్తి చేస్తాయన్నారు. ఈ జాతి మొక్కలు వ్యవసాయ వ్యవస్థల వైవిధ్యతకు పునాదిగా పనిచేస్తాయడంతో పాటు మెరుగైన ఉత్పత్తికి దోహదపడుతుంది. నేల కోతకు గురికాకుండా, నత్రజనిని భూమిలో సేకరించి మొక్క పెరుగుదలకు తోడ్పడడం ద్వారా రసాయనిక ఎరువుల మోతాదును తగ్గించుకోవచ్చన్నారు. నీటి ఎద్దడిని తట్టుకోవడంతోపాటు అధిక ప్రోటీన్ కలిగి ఉండడం వలన ఆరోగ్య పరిరక్షణలో కూడా తోడ్పడుతుందని సూచించారు.వరి, వాణిజ్య పంటలతోపాటు పప్పు ధాన్యాలు సాగు చేస్తేనే రైతులకు మేలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు బి. సంగమేశ్వర్, పోచయ్య, శంకరయ్య, మల్లేశం పాల్గొన్నారు.

# రాజ్యాంగం, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి...

**సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:**

రాజ్యాంగం,చట్టాలపై ప్రజలందరూ అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రూపొందించిన 2024 నూతన సంవత్సర డైరీని ఈరోజు సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగంలో పొందుపరచబడిన చట్టాలు, హక్కుల గురించి కెవిపిఎస్ రూపొందించిన డైరీలో ముద్రించి అందరికీ అందజేయడం అభినందనీయమ న్నారు. రాజ్యాంగంలో కల్పించబడిన హక్కులు, చట్టాలపై ప్రజలను చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సమాజంలో వస్తున్న రుగ్మతలను సామాజిక చైతన్య స్ఫూర్తితో పారదోలాలని అన్నారు. ఈ డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో




కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్యామ్ టీఎన్జీవోస్ నాయకులు నరహరి పట్నం జిల్లా కన్వీనర్ జె.నరసింహారావు జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి కెవిపిఎస్ జిల్లా నాయకులు చినపంగి నరసయ్య టేకుల సుధాకర్ పాల్వాయి కవిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి... విద్యుత్ శాఖ ఏడి.శంకరయ్య

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వం ప్రజల కోసం అందజేస్తున్న పథకాలను వినియోగించుకుని లబ్ధి పొందాలని విద్యుత్ అధికారి ఏడి.శంకరయ్య పేర్కొన్నారు. పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తో కలిసి ప్రభుత్వ పథకాల్లో భాగంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కోసం శనివారం కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీ శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయంలో ఏర్పాటు చేసిన మీటర్ నెం. కు ఫోన్ అనుసంధానం కార్యక్రమాన్ని వారు పాల్గొని ప్రారంభించారు. పెద్ద ఎత్తున బస్తీ వాసులు పాల్గొని మీటర్ నెం.కు ఆధార్,తెల్ల రేషన్ కార్డ్ నెం.తో తమ మొబైల్ నెంబర్ కు అనుసంధానం చేసుకున్నారు.అనుసంధానం చేసుకొనే ఇతరులు ఇంటికి వచ్చే విద్యుత్ సిబ్బందికి సహకరించి ప్రతి ఒక్కరు ఫోన్ నెంబర్ లింక్ చేసుకొని 200 యూనిట్ల వరకు ఉచితంగా పొందాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ.శరత్ బాబు,బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి,కోశాధికారి నర్సింలు ముదిరాజ్,నాయకులు గడ్డం రాజేశ్వర్ రెడ్డి,రామకృష్ణ రెడ్డి, ఎల్లారెడ్డి, కనక రెడ్డి ,కల్పన , శ్రీకాంత్ రెడ్డి,జి.వసంత రెడ్డి,శంకర్ రెడ్డి,పాండు గౌడ్,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

